

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## బ్యాంక్‌కు వెళ్లిన వ్యక్తి అదృశ్యం

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కెనెరా బ్యాంక్‌కు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటనకు సంబంధించి ఎస్ఐ రమేశ్ కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. జిల్లాలోని చౌటకూరు మండలం శివంపేట గ్రామానికి చెందిన మిర్యాల ప్రశాంత్‌కుమార్ (23) పటాన్‌చెరువులోని మిల్క్ ప్రొడక్ట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 12వ తారీఖున సంగారెడ్డిలోని కెనెరా బ్యాంక్‌కు వచ్చి తిరిగి వెళ్లలేదు. ప్రశాంత్‌కుమార్ రాత్రికి ఇంటికి తిరిగిరాకపోవడంతో బంధువులు, సన్నిహితుల వద్ద ఆచూకి కోసం గాలించినా ప్రయోజనం లేకుండా పోవడంతో శుక్రవారం సాయంత్రం అదృశ్యమైన ప్రశాంత్‌కుమార్ భార్య గోదావరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 12వ తేదీన 10.30 ప్రాంతంలో ప్రశాం త్‌కుమార్ బ్యాంక్‌కు వచ్చినట్లు తెలసిందన్నారు. అదృశ్యమైన వ్యక్తి ఆచూకి కానవస్తే 08455- 276333, లేదా 8712656718కు సమాచారం అందించాలని ఎస్ఐ బి రమేశ్ వివరించారు.

## గ్రూప్-1 పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు

**మెదక్ అర్బన్, అక్టోబర్15 ప్రభాతవార్త:** నేడు మెదక్ పట్టణంలోని జరుగనున్న గ్రూప్-1 పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని మెదక్ పట్టణ సీఐ మధు తెలిపారు. మెదక్ పట్టణంలో నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో ఒక్కొక్క పరీక్షా కేంద్రాన్ని ఎస్ఐకి ఇంచార్జి ఇచ్చి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మెదక్ డీఎస్పీ సైదులు ఆధ్వర్యంలో ఇద్దరు సీఐటు, నలుగురు ఎస్ఐలు, 40 మంది కానిస్టేబుళ్లతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పట్టణంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందన్నారు. ఎగ్జామినేషన్‌కు ఒక్క నిమిషం నిబంధన అమల్లో ఉందని, సమయం ముగిసిన తరువాత ఎవరినీ అనుమతించడం జరగదన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు నిబంధనలను పూర్తిగా చదువుకొని తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



పోడు భూముల సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

## ముమ్మరంగా పోడు భూముల సర్వే

**-బీట్ ఆఫీస్ శారద, గ్రామ కార్యదర్శి అంజయ్య**

**కొల్చారం, అక్టోబర్15 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారం గ్రామ శివారులో పోడు భూముల సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. 2017-18 సంవత్సరంలో జరిగిన భూ రికార్డుల ప్రక్షాళణలో అటవీ భూములను సాగు చేస్తున్న రైతుల రికార్డులను అసంపూర్తిగా ఉంచారు. అప్పటి నుండి అటవీ భూములు సాగు చేస్తున్న రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం పోడు భూములను సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇచ్చేందుకు సర్వే ప్రారంభించింది. ఈ సందర్భంగా బీట్ ఆఫీసర్ శారద, గ్రామ కార్యదర్శి అంజయ్యలు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ హరీష్ ఆదేశాల మేరకు కొల్చారంలో పోడు భూముల సర్వే కొనసాగుతుందని తెలిపారు. కొల్చారంలో 84 మంది రైతులు, వరిగుంతంలో 15 మంది రైతులు పోడు భూములు సాగు చేస్తున్నారని, శుక్రవారం 5 మంది రైతులు, శనివారం 10 మంది రైతుల భూమి సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌సీ సభ్యులు దోమకొండ సత్యనారాయణ, సిద్ధిరాములు, చింతల బాలయ్య, దశరథ్, పిల్లి కృష్ణ, వంశీ, పోడు భూములు సాగు చేస్తున్న రైతులు తదితరులు ఉన్నారు.

## షీ-టీమ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా అదనపు ఎస్పీ ఉష విశ్వనాథ్**



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా అదనపు ఎస్పీ ఉష విశ్వనాథ్

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** మహిళలు, విద్యార్థినులు భద్రత కోసం అమలు చేస్తున్న షీ-టీంలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ ఉష విశ్వనాథ్ అన్నారు. సైబర్ అవేర్‌నెస్ మంత్ అక్టోబరు-2022 పోస్టర్‌ను శనివారం ఉష విశ్వనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సీ యువర్ సెల్ఫ్ ఇన్ సైబర్ టుగేదర్ వీ మేక్ ఇట్ సేఫర్‌అనే థీమ్‌తో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. మహిళలు, విద్యార్థులను ఎలాంటి అపత్కర పరిస్థితులు ఎదురైనా వెంటనే 100కు లేదా 1930కు లేదా కంట్రోల్ రూం నంబర్ 8712656739కి కాల్ చేయాలని సూచించారు. జిల్లాలో సబ్ డివిజన్‌ల వారిగా 4 షీ-టీం బృందాలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఆన్‌లైన్ మోసాలకు ప్రజలు బలికావద్దని, ఎలాంటి అప్‌డేట్‌లు, డౌన్‌లోడ్‌లు చేసుకోరాదని సూచించారు. కార్యక్రమంలో సంగారెడ్డి డిఎస్‌పి రవీంద్రారెడ్డ, సంగారెడ్డి టౌన్ సిఐ రమేశ్, షీ-టీం సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన రైతన్నలు-తహసీల్దార్ హామితో విరమణ



రైతులను శాంతింపచేస్తున్న తహసీల్దార్

**జిన్నారం, అక్టోబరు 15, ప్రభాతవార్త:** పొదలు, గుట్టలతో కూడిన భూమిని చదును చేసుకుని సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూమిని ప్రయివేటు కర్మాగారాలకు కేటాయించేందుకు యత్నించడం తగదని మండల కేంద్రమైన జిన్నారం రైతులు ఆందోళన చెందుతూ రోడ్డెక్కారు. ఇందుకు సంబంధించి మాజీ ప్రజాప్రతినిధులు, రైతుల కథనం ప్రకారం... మండల కేంద్రమైన జిన్నారంలోని సర్వే నంబర్ 1లో 421 ఎకరాల భూమిని గత 60 సంవత్సరాలుగా రైతులు సాగు చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. సదరు భూమిలో శనివారం కొందరు జెసిబి, హిటాచిలతో పనులు చేయిస్తున్నట్లు తెలుసుకున్న రైతులు అక్కడికి చేరకుని వాహనాల డ్రైవర్లను అడ్డుకోగా ఆందోళన చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతులకు తహసీల్దార్ కార్యాలయానికి పంపగా రైతులు కార్యాలయానికి చేరుకుని న్యాయం చేయాలని తహసీల్దార్‌కు వినతి చేశారు. సదరు భూమిపై సర్వే నిర్వహించి రైతులకు న్యాయం చేస్తామని హామి చేయడంతో రైతులు శాంతించి ఆందోళనకు స్వస్తి పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి సభ్యులు పుట్టి భాస్కర్, కోరపోయిన పోచయ్య, కోరపోయిన యాదయ్య, పుట్టి బిక్షపతి, గోపగోని రాజు, పుట్టి శ్రీనివాస్, మేదరి విఠల్, రాంచందర్, యాదగిరి నీలం రాము, వెంకటేశ్, ముస్సీ వెంకటమ్మ ఎల్లమ్మ, భూలక్ష్మిలు మాట్లాడుతూ వ్యవసాయం చేసుకుంటున్న తమ భూమి హెచ్ఎండిఏ, టిఎస్ఐఐసి లేఅవుట్‌ల పేరుతో భూమిని తీసుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జెసిబి, హిటాచీలను అధికారి అక్కడి నుంచి పంపించేశారు.

## మునుగోడులో నామినేషన్ వేసిన గజ్వేల్ యువకుడు

**తొగుట, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ అర్‌అండ్‌అర్ కాలనీ తొగుట మండల పరిధిలోని వేములఘాట్‌కు చెందిన మల్లన్నసాగర్ ముంపు ప్రాంతం యువకుడు శుక్రవారం నీరుడి ప్రసాద్ అనే యువకుడు నల్గొండ జిల్లా మునుగోడు ఉప ఎన్నికలో భాగంగా స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దఖాలు చేశారు. ఈ సందర్భంగా నీరుడి ప్రసాద్ మాట్లాడుతూ మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు న్యాయం చేయలేదని దళారులు లబ్దిపొందారని భూములు కోల్పోయిన చాలా మందికి నిరాశే మిగిలిందన్నారు. గజ్వేల్ అర్‌అండ్‌అర్ కాలనీ పేరిట నిర్మించిన ఇండ్లలో ఏ మాత్రం నాణ్యత లేదన్నారు. సిఎం కెసిఆర్ మల్లన్నసాగర్ నిర్మాణ సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం కావడంతోనే తమ గోడును తెలపడానికే మునుగోడు ఉప ఎన్నికలో నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.



మునుగోడులో నామినేషన్ దాఖలు చేసిన గజ్వేల్ అర్‌అండ్‌అర్ కాలనీ యువకుడు ప్రసాద్

## రామాయంపేటలో మూకుమ్మడి రాజీనామాలు

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** ఎంతో ఉత్సాహంతో ప్రజలకు మేలుచేస్తూ, నగరాన్ని అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో పనిచేయాలనుకున్న నేతలకు నిరుత్సాహమే ఎదురవుతుంది...రాజు నుండి బంటు వరకు అన్నీ తామే అనుకున్నా...ప్రజల కనీస అవసరాలు తీర్చలేక...ముఖం చాటేయ్యలేక... పదవులను సైతం వదులుకొని, ప్రజలతోనే ఉండాలని మొత్తం పాలకవర్గం మూకుమ్మడి రాజీనామాలు చేసేందుకు సిద్దమవుతున్నట్లు సమాచారం..? ఒక్క రోజు పదవుంటే చాలు ఏమైనా చేసేందుకు సిద్దమయ్యే రాజకీయ నేతలున్న ప్రస్తుత సమయంలో.. తమను నమ్మి ఓట్లేసిన ప్రజలకు ఏమి చేయలేకపోతున్నామని పదవీత్యాగాలకే సిద్దమవుతున్న సంఘటన జిల్లాలోని రామాయంపేటలో నెలకొంది. 2018వ సంవత్సరంలో మేజర్‌గ్రామపంచాయతీగా ఉన్న రామాయంపేట పట్టణం మున్సిపాలి టీగా మారింది. కాగా 2020 జనవరి మాసంలో 12 వార్డులుగా ఏర్పడిన మున్సిపాలిటికీ ఎన్నికలు జరిగాయి. అధికార టీఆర్ఎస్ పార్టీనుండి 8 మంది కౌన్సిలర్‌లు గెలువగా ఇద్దరు కాంగ్రెస్, ఒకరు బిజెపి, మరొకరు టీఆర్ఎస్ రెబెల్ అభ్యర్థి కౌన్సిలర్‌లుగా గెలుపొందారు. కాగా చైర్మెన్ ఎన్నికనాటికి రెబెల్ అభ్యర్థి టీఆర్ఎస్‌లోనే కలువగా అధికార పార్టీ బలం 9 చేరుకుంది. దాంతో 8వ వార్డునుండి గెలుపొందిన పల్లె జితేందర్‌గౌడ్‌ను



రామాయంపేట పట్టణం

### నిధులు రాక కౌన్సిలర్ల పదవీత్యాగాలు

చైర్మెన్‌గా, 3 వార్డునుండి గెలుపొందిన పుట్టి విజయలక్ష్మి యాదగిరిని వైస్ చైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఎంతో ఉత్సాహంతో పదవులు చేపట్టిన వారు పట్టణాన్ని నందనవనంగా తీర్చిదిద్దుదామనే ఉద్దేశ్యంతో రంగంలోకి దిగారు. కాని ఆ ముచ్చట మూడేళ్ల పూర్తవుతున్నా తీరని కలగానే మిగిలిపోయింది. పేరు గొప్ప.. ఊరుదిబ్బ అనే చందంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్నది తామే అయినా అభివృద్ధికి మాత్రం నిధులు శూన్యం అయ్యాయి. ఏడాది...రెండేళ్లు.. మూడేళ్ల పూర్తికావస్తున్నా ముచ్చటగా మూడు పెద్ద పనులు చేపట్టలేక, బయటకు చెప్పుకోలేని స్థితి. అధికార పార్టీలో ఉన్న తామే ప్రభుత్వంనుండి నిధులు తేలేక..! స్థానికంగా తమపై ఎంతో నమ్మకంతో ఓట్లేసి గెలిపించిన ప్రజల ప్రశ్నలకు జవాబు చెప్పలేక..!! ఎటు పాలుపోని పరిస్థితిలో ఏకంగా తమ పదవులకే రాజీనామా చేయాలని కఠినమైన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మూడేళ్లుగా పట్టణాన్ని పాలిస్తున్నప్పటికీ, కేవలం వీధి దీపాలు, మురికి కాలువలు శుభ్రపరచడం వంటి పనులకే పరిమితమైన పాలకవర్గం చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులు చేట్టలేకపోయింది. స్థానిక ప్రజలు పట్టణం ఎంత అభివృద్ధి చెందాలని కలలు కన్నారో..ఆకలలు కలలుగానే మిగిటిపోయాయి. అందుకే తమ పదవులను ప్రణంగా పెట్టి ప్రజల పక్షాన నిలబడేందుకు పాలకవర్గం నిర్ణయం తీసుకోనుంది..? ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజల చిలకాల వాంఛ అయినటువంటి రామాయంపేట రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అధునాతన లైటింగ్‌తో రోడ్డు డివైడర్లతో పట్టణ సుందరీకరణ లాంటి ముఖ్యమైన విషయాలపై ప్రజల పక్షాన నిలబడి తమ గొంతును ప్రభుత్వానికి వినిపించేందుకు సిద్దమవుతున్నట్లు తెలుస్తుంది.

**హామీలకే పరిమితమైన మంత్రి, ఎమ్మెల్యే**

స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డితో పాటు రాష్ట్ర కేబినెట్‌లో కీలకంగా వ్యవహరిస్తున్న మంత్రి హరీష్‌రావులు రామాయంపేట మున్సిపాలిటీగా ఏర్పడిన నాటినుండి అభివృద్ధి కోసం నిధుల విషయంలో హామీలు ఇస్తూనే ఉన్నారు. కానీ మూడేళ్లకాలం పూర్తి కావస్తున్నా అవి అమలుకు మాత్రం నోచుకోలేదు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వెనకబడుతున్నామని మున్సిపల్ పాలకవర్గం మదన పడుతూ, ఎమ్మెల్యేకు చెప్పలేక.. ప్రజలవద్ద ముఖం చెల్లక...తాము స్థానికులుగా ప్రజల మధ్య ఉండాలంటే మరో మార్గంలేకనే మూకుమ్మడి రాజీనామాలు చేసి, ప్రజలతో కలిసి పోరాడటమే మేలని యోచిస్తున్నట్లు తెలుస్తుంది. కాగా కొత్త మున్సిపాలిటీ మొట్టమొదటి పాలకవర్గం తీసుకుంటున్న ఇలాంటి సాహసోపేతమైన నిర్ణయాన్ని రామాయంపేట పట్టణ ప్రజలు ఏవిధంగా స్వాగతిస్తారో వేచిచూడాల్సిందే.

## జిల్లాకు ఆరు అవార్డులు : అదనపు కలెక్టర్

**మెదక్ అర్బన్, అక్టోబర్15 ప్రభాతవార్త:** అంతర్జాతీయ ఆహార దినత్సవం సందర్భంగా జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి వివిధ అంశాలపై పంపిన ఎంట్రీలలో జిల్లాకు ఆరు అవార్డులు వచ్చాయని అదనపు కలెక్టర్ రమేష్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ సంచాలకుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆహార కమీషన్ చైర్మన్ తిరుమలరెడ్డి ఈ అవార్డులను ప్రధానం చేశారని అన్నారు. జిల్లాకు ఆరు బహుమతులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు కృషి చేసిన విద్యాశాఖ సిబ్బందికి అభినందనలు తెలిపారు. వివరాలు ఇలా.. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ సమర్పించినందుకు గాను జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ ఆహార కమీషన్ చైర్మన్ తిరుమలరెడ్డి చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. కాగా వ్యాసరచన పోటీలో జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి డా. రాయారావు సూర్యప్రకాష్ రాసిన వ్యాసం ఉత్తమ వ్యాసంగా ఎంపికైంది. అదేవిధంగా ఈ వ్యాసరచన పోటీల్లో మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఇందిర, కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు త్యాగయ్య, మెదక్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని మనుశ్రీ, రామాయంపేట బాలికోన్నత పాఠశాల విద్యార్థిని భవిత పంపిన వ్యాసాలను కూడా ఉత్తమంగా ఎంపిక చేసినట్లు ఆహార కమీషన్ ప్రకటించింది. వీరందరికీ కమీషన్ చైర్మన్ తిరుమలరెడ్డి బహుమతులు ప్రధానం చేశారని అదనపు కలెక్టర్ రమేష్ తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో స్త్రీశిశు సంక్షేమ శాఖ కార్యదర్శి దివ్య, పౌర సరఫరాల కమీషనర్ అనిల్ కుమార్, ఆహార కమీషన్ సభ్యులు ఆనంద్, గోవర్ధన్‌రెడ్డి, శారదా, భారతి, సభ్య కార్యదర్శి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.





అవార్డులు అందుకుంటున్న దృశ్యం

## గ్రూప్-1 పరీక్ష సజావుగా జరిగేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ అధికారులకు సూచన

**మెదక్ అర్బన్, అక్టోబర్15 ప్రభాతవార్త:** గ్రూప్-1 పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని టీఎస్‌పీఎస్సీ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రూప్-1 పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హరీష్ ఆదేశించారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లపై అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, జోనల్ అధికారులు, లయజన్, సహాయ లయజన్ అధికారులు, కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్‌లతో టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ జిల్లాలో 3,293 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయుటకు వీలుగా ఏడు కేంద్రాలను ఏర్పాటు చేసి, సిబ్బందిని నియమించామని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పీఎస్సీ బుక్‌లెట్‌లోని మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ పరీక్షలు సజావుగా నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులను ఉదయం 8.30 గంటల నుండి పరీక్షా కేంద్రాలను అనుమతించాలని, ముందుగా చెకింగ్ చేసిన అనంతరం బయోమెట్రిక్ విధానం ద్వారా పరిశీలించి హాల్ టికెట్‌పై హోలోగ్రాం వేసి పంపాలని అన్నారు. 10.15 గంటల తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ అభ్యర్థులను అనుమతించరాదని స్పష్టం చేశారు. అభ్యర్థులు హాల్ టికెట్ నెంబర్, ఓఎంఆర్ షీట్‌లో బుక్‌లెట్ సంఖ్య, కేంద్రం కోడ్ సరిగ్గా వేసేలా చూడాలన్నారు. లయజన్ అధికారులు పరీక్ష నిర్వహణ ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తుండాలని అన్నారు. పరీక్ష అనంతరం చెక్‌లిస్ట్ ప్రకారం అప్పగించాలని, ఇందులో ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని ఆదేశించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో జోనల్ అధికారులు, లయజన్, సహాయ లయజన్ అధికారులు, చీఫ్ సూపరింటిండెంట్లు, ఆర్డీవో సాయిరాం, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, కలెక్టరేట్ ఏవో యూనుస్ తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధుతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- ఎంచుకున్న యూనిట్‌తో సక్సెస్ కావాలి
- డెయిరీ యూనిట్లను డెయిరీలకు టైఅప్ చేయాలి
- లబ్ధిదారులకు మండల స్థాయిలో ఓరియంటేషన్ నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** జిల్లాలో దళితబంధు పథకంతో నెలకొల్పిన యూనిట్లను లబ్ధిదారులకు విజయవంతంగా నడుపుకుంటూ ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో దళితబంధు పథకం కింద నెలకొల్పిన వివిధ యూనిట్ల లబ్ధిదారుల స్థితిగతులు, యూనిట్ల అభివృద్ధి, లాభాల పురోగతి తదితర అంశాలపై అదనపు కలెక్టర్ రాజర్షి షా తో కలిసి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, దళితబంధు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితబంధు యూనిట్లను మరింత అభివృద్ధి చేసుకోవడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించేలా లబ్ధిదారులు ఎదగాలన్నారు. అందుకు కావాల్సిన పూర్తి సహకారాన్ని ఆయా అధికారులు అందించాలన్నారు. లబ్ధిదారులు తాము తీసుకున్న యూనిట్‌తో విజయవంతమై ఆర్థికంగా ఎదిగేలా చూడాల్సిన బాధ్యత ఆయా ప్రత్యే అధికారులు, ఎంపీడీవోలదని తెలిపారు. ఆయా యూనిట్లకు డబ్బు విడుదల చేసేటప్పుడు సమగ్రంగా యూనిట్ను పరిశీలించాలని, ఎంపీడీవోలకు సూచించారు. ఎంపీడీవోలు మండల స్థాయిలో ఓరియంటేషన్ నిర్వహించాలని, దళితబంధు యూనిట్‌తో సెక్సెస్ అయిన వరాఇతో, ఏ విదంగా విజయవంతంగా యూనిట్ నడుస్తుందన్న విషయాన్ని అందరికీ వివరించేలా మాట్లాడించాలన్నారు. అదే విధంగా అవసరమైన లబ్ధిదారులకు సపోర్ట్ చేయాలన్నారు. రెగ్యులర్గా పర్యవేక్షించాలని సూచించారు. డెయిరీ యూనిట్లకు డెయిరీలకు టై ఆప్ చేసి లబ్ధిదారులకు రెగ్యులర్‌గా ఆదాయం వచ్చేలా చూడాలన్నారు. పాక్షికంగా గ్రౌండింగ్ చేసిన యూనిట్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారులు యూనిట్లను బాగా అభివృద్ధి చేసుకునేలా ఆయా అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజర్షి షా, ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాబురావు, నియోజకవర్గ ప్రత్యేకాధికారులు డిఆర్‌డిఓ పిడి శ్రీనినవాసరావు, డిపిఓ సురేష్ మోహన్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిసిఓ ప్రసాద్, పరిశ్రమల శాఖ జిఎం ప్రశాంతన కుమార్, వ్యవసాయ శాఖ జెడి నరసింహారావు, ఉద్యానశాఖ అధికారి సునీత, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శరత్, జెసి, హాజరైన సంబంధిత అధికారులు



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## అభివృద్ధిలో ఆదర్శంగా పటాన్‌చెరువు

**-శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి**

**పటాన్‌చెరువు, అక్టోబరు 15, ప్రభాతవార్త:** అందరి సహకారంతో పటాన్‌చెరువు మండలాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్లు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్ద కంజర్ల, చిన్న కంజర్ల, ముత్తంగి, పాశమైలారం, లక్డారం, చిట్కుల్ గ్రామాల్లో శనివారం 7 కోట్ల 48 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాల్వలు, కమ్యూనిటీ భవనాల నిర్మాణం, మన ఊరు మన బడి పథకంలో పలు అభివృద్ధి పనులు, వంతెనల నిర్మాణం పనులకు ఎమ్మెల్యే భూమి పూజలు చేసి పనులకు శ్రీకారం చుట్టారు. పెద్ద కంజర్ల గ్రామంలో 30 కమ్యూనిటీ సిసి కెమెరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇటీవల మృతి చెందిన చిన్న కంజర్ల గ్రామానికి చెందిన రైతు గౌస్ ఖాన్ కుటుంబానికి రైతు భీమాలో మంజూరైన 5లక్షల రూపాయల చెక్కును అందచేశారు. ముత్తంగా గ్రామంలో ఏడు మత్స్యకార సహకార సంఘాలకు 6లక్షల 50వేల పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పల్లెను ఆదర్శంగా తీర్చి దిద్దడమే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉద్దేశమన్నారు. నియోజకవర్గంలోని 55 ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మన బడి కార్యక్రమంలో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి అధ్యక్షులు సుష్మశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు సుప్రజా వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపిపి స్వప్న శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాండు, మాజీ ఎంపిపి అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాజకీయ మనుగడ కోసం కేంద్ర ప్రభుత్వం

### దక్షణాది రాష్ట్రాలపై హిందీ భాషను రుద్దే ప్రయత్నం

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** రాజకీయ మనుగడ కోసం కేంద్ర ప్రభుత్వం దక్షణాది రాష్ట్రాలపై హిందీ భాషను రుద్దే ప్రయత్నం చేస్తుందని మంజీర రచయితల వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి, జెఎసి చైర్మన్ గొట్టిపర్తి పాపాయ్యగౌడ్, ప్రముఖ కవి, గాయకుడు శ్రీనివాస్‌లు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం మంజీర రచయితల సంఘం అధ్వర్యంలో రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందీ భాషను అందరూ నేర్చుకో వాలని చెప్పడంలో ఎలాంటి అభ్యంతరం లేదు కానీ హిందీ భాషను ఒక్కటే తప్పనిసరిగా నేర్చుకోమని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేయడం కేంద్ర ప్రభు త్వానికి తగదన్నారు. ఐఐటి, ఐఐఎం వంటి విద్యా సంస్థల్లో..ఇతర ప్రముఖ విద్యా సంస్థల్లో అంగ్ల మాధ్యమాన్ని పూర్తిగా తొలగించి హిందీ భాష మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకోవడం దేశంలోని లక్షలాది మంది విద్యా ర్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. హిందీ భాషలో చదివితే ప్రపంచతో పోటీ తట్టుకోలేని పరిస్థితి వస్తుందన్నారు. భాష పేరుతో ఉత్తరాది రాష్ట్రాలు దక్షిణ భారత దేశంపై పెత్తనం చేలాయించడానికి హిందీ భాషను ముందుకు తెస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేనియెడల పెద్దయెత్తున అందోళనలు చేయాల్సివస్తుం దన్నారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు జి.తిరుపతిరెడ్డి, మంజీర రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు కలకు ంట్ల రంగాచారి, అంజయ్య, పొన్నాల బాలయ్య, తోట అశోక్, తైదల అంజయ్య, సిద్దంకి యాదగిరి, నందిని భగ వాన్‌రెడ్డి, అల జ్ఫూర్ కిషన్, నీలంరెడ్డి, యాదగిరి, లక్ష్మారెడ్డి, కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. కాగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జర్నలిస్టు శ్రీనివాస్ మృతి పట్ల మంజీరా రచయితల సంఘం ప్రగాఢ సంతాపం ప్రకటించింది.



రౌండ్ టెబుల్ సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం



బస్‌పాసులు అందజేస్తున్న ఆర్టీసి అధికారులు

## విద్యార్థులకు బస్‌పాసుల పంపిణీ

**నాగల్‌గిద్ద, అక్టోబరు 15, ప్రభాతవార్త:** మండలంలోని మోర్గి తెలంగాణ ఆదర్శ పాఠవాల, కళాశాలల్లో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు ఆర్టీసి అధికారులు శనివారం ఉచిత బస్‌పాసులను అంద చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్ నియోజకవర్గ కేంద్రమైన నారా యణఖేడ్‌లోని ఆర్టీసి డిపోకు వెళ్లి విద్యార్థులకు సంబంధించిన 100 బస్‌పాసులను అధికారుల ద్వార అందుకుని కళాశాలలో విద్యార్థులకు పంపిణి చేసేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్టీసి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నందులాల్ మాట్లాడుతూ 1 నుంచి 7వ తరగతి వరకు విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులకు, 1 నుంచి 10వ తరగతి వరకు విద్యను అందుకుంటున్న బాలికలకు ఉచిత బస్‌పాస్ సౌకర్యం ఉంద న్నారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, అయితే నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి సూచన మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి 10వేల రూపాయలు వ్యయం చేసి విద్యార్థుల బస్‌పాస్‌ల కొరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేయించారన్నారు. కార్యక్రమం లో బస్ పాస్ కౌంటర్ ఇంచార్జి శివశంకర్, కార్గి సిబ్బంది ఉన్నారు.

## దర్గా అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**పటాన్‌చెరువు, అక్టోబరు 15, ప్రభాతవార్త:** పట్టణంలోని హజ్రత్ నిజాముద్దీన్ షా దర్గా అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం దర్గా ఆవరణలో సిసి ఫ్లోరింగ్ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పటాన్ చెరువు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, నాయకులు అజ్మత్, మైనార్టీ మత పెద్దలు వాజిద్ అలీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌డీకి దక్షిణాఫ్రికాను ఎంచుకోండి

**-నాటల్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సూచన**

పటాన్‌చెరువు, అక్టోబరు 15, ప్రభాతవార్త: విద్యా వ్యవస్థ మెరుగు కోసం దక్షిణాఫ్రికా భారీగా పెట్టుబడులు పెటిందని నాటల్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాజవేఖర్ సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రాసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం గీతం యూనివర్సిటీలో ప్రజారోగ్యంకోసం రసాయన శాస్త్ర, సంశ్లేషణ, ఔషద ఆవిష్కరణ జీవ నమోదు పరికరాలు అనే అంశాలపై నిర్వహించిన కార్యక్రమానికి రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పీహెచ్‌బి, పోస్ట్ డాక్టరేట్ డిగ్రీ చేయాలనుకునే విద్యార్థులు దక్షిణాఫ్రికాను ఎంచుకోవాలని సూచించారు. ఆచార్యులు జీవీ రామారావు, స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కే నగేశ్ నేతృత్వంలో కొనసాగిన కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సురేంద్రబాబు, ఎంఎస్ స్వాగతోపన్యాసం చేయగా అసిస్టెంటన ప్రొఫెసర్ డాక్టర్ నరేష్ కుమార్‌కటారి వందన సమర్పణ చేశారు.

## పాఠశాలల్లో గ్లోబల్ హ్యాండ్ వాష్ దినోత్సవం

**మనూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** మండలంలోని ధన్వార్ ఇస్లాంపూర్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో ఎస్‌బిఐ ఫౌండేషన్, భవిష్య భారత్ ఆధ్వర్యంలో గ్లోబల్ వాస్ డే కార్యక్రమంను శనివారం విద్యార్థులు జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగా చేతి శుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. చేతులను శుభ్రం చేసుకునే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగన్న, రాజు, ఆనంద, భవిష్య భారత్ సిబ్బంది జహంగీర్, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధి కోసం తల్లిదండ్రులు సహకరించాలి

**-మండల విద్యాధికారి డి.అంజయ్య**

**సదాశివపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** మండలంలోని నందికంది ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల విద్యాధికారి డి.అంజయ్య హాజరై మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తల్లిదండ్రులు సహకరించాలని, రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖ ఆదేశాల మేరకు ప్రతి మాసం 3వ శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలని, విద్యార్థుల బోధన ఏ విధంగా జరుగుతుందని, విద్యార్థుల హాజరు శాతం, ఉపాధ్యాయుల బోధన విధానం, వెనుకబడిన విద్యార్థుల బోధన మెరుగుపర్చడంపై తల్లిదండ్రులతో చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు కానోపాత్ర, సిఆర్‌పిలు రూస్సీ రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కురుమలు అన్ని రంగాల్లో రాణించాలి

**నాగల్‌గిద్ద, అక్టోబరు 15, ప్రభాతవార్త:** కురుమలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు కాశే రాజ్యలక్ష్మ, తొండ వెంకటేశులు అన్నారు. శనివారం మండలంలోని ముక్తాపూర్ గ్రామంలో బీరప్ప మహరాజ్ పుణ్యతిథి కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు టీఆర్ఎస్ నాయకులు రాజు,తోట వెంకటేశంలను కురుమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు,సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలో అబ్దుల్ కలాంకు నివాళులు



అబ్దుల్ కలామ్‌కు నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**నాగల్‌గిద్ద, అక్టోబరు 15, ప్రభాతవార్త:** మండలంలోని మోర్గి గ్రామంలోని మోడల్ పాఠశాలలో శనివారం ఎపిజె అబ్దుల్ కలామ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అబ్దుల్ కలామ్ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ గణపతి అన్నారు. శనివారం అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలను కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కార్మికులు సింధు, నాగమ్మ, చిత్రమ్మ, కెవిపిఎస్ నాయకులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్‌ఎఫ్‌ఏ ఛాంపియన్‌షిప్ విజేలు వీరే

2022లో జరుగుతున్న అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, స్కేటింగ్, టెన్నిస్ వంటి క్రీడావిభాల్లో కొన్ని అత్యుత్తమ ప్రదర్శనలను కనబరిచిన ఎస్‌ఎఫ్‌ఏ ఛాంపి యన్‌షిప్ హైదరాబాద్ పాల్గొనడం జరిగింది. ఫుట్‌బాల్ మ్యాచ్‌లలో యు14 బాలుర విభాగం నుంచి పాల్గొనడం జరిగింది. రాక్‌వెట్ ఇటర్నేషనల్ స్కూల్ ఒక మ్యాచ్‌లో 03-01 స్కోరుతో గెలుపొందగా ఇం డస్ ఇటర్నేషనల్ స్కూల్ మొత్తం 02-00 స్కోరుతో ఒక మ్యాచ్‌ను గెలుచుకుంది. యు14 బాలుర కేటగిరీ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లు ఐకానిక్ గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగాయి. 2 రౌండ్లు జరిగిన ఈ టోర్నీలో మొత్తం 52 మంది చిన్నారులు పాల్గొన్నారు. సన్‌ఫ్లవర్ వేద స్కూల్, సక్రా, ఇటర్నేషనల్ స్కూల్ మధ్య జరిగిన మ్యాచ్‌లో స్కోర్ 0-28తో గెలిచింది. షేర్‌ఫుడ్ పబ్లిక్ స్కూల్ 18-00 స్కోర్‌తో ఎలేట్ ఇటర్నేషనల్ స్కూల్‌పై విజయం సాధించింది. ఓక్రిడ్జ్ ఇటర్నేషనల్ స్కూల్ 40-00తో ఎడ్స్‌మార్ట్ గ్లోబల్ స్కూల్‌పై విజయం సాధించింది.



బిఆర్ఎస్‌కు మద్దతుగా విరాళాలు అందిస్తున్న దృశ్యం

## దేశవ్యాప్తంగా సంక్షేమ పథకాలు విస్తరించడానికి కృషి

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి**

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

సిఎం కెసిఅర్ సారథ్యంలో కేంద్ర రాజకీయాల్లో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టడానికి ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీకి ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ందంగా ముందుకొచ్చి విరాళాలు అందిస్తున్నారని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత మార్కెట్ యార్డులో కూరగాయల హోల్‌సెల్ వ్యాపారులు రూ.22000, చేపల మార్కెట్ వ్యాపారులు రూ.3500, రైస్ మిల్, అయిల్ మిల్ మిషన్ అపరేటర్ల అసోసియేషన్ రూ.5 వేలు విరాళాలుగా మచ్చ వేణుగోపాల్‌రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిఎం కెసిఅర్, మంత్రి హారీష్‌రావు సారథ్యంలో ఉద్యమానికి సిద్దిపేట గడ్డ ఊపిరిగా నిలచిందన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని ప్రజలు తమ వంతు సహాయంగా బిఅర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఉత్సహంగా విరాళాలు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రం అన్ని సంక్షేమ పథకాలలో దేశానికే అదర్శంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలయ్యే అన్ని సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా విస్తరించడానికి టిఅర్ఎస్ పార్టీని బిఅర్ఎస్ పార్టీగా మార్చడం జరిగిందన్నారు. మంత్రి హరీష్‌రావు నాయకత్వంతో సిద్దిపేట విద్య క్షేత్రంగా వర్దిల్లుతుందన్నారు. జిల్లా కేంద్రంలో రూ.20 కోట్లతో నిర్మించిన సమీకృత మార్కెట్ యార్డులో అన్ని సౌకర్యాలతో పాటు ప్రజలకు అరోగ్యకరమైన కూరగాయలు, మాంసాన్ని, సరుకులను అందించడం జరుగుతుందన్నారు. సిద్దిపేట సమీకృత మార్కెట్ యార్డు రాష్ట్రానికి అదర్శంగా నిలువడంతో ఇతర జిల్లాల నుంచి వచ్చి సందర్శిస్తున్నారని తెలిపారు. అనేక రంగాల్లో సిద్దిపేట ముందు వరసలో ఉందన్నారు. ప్రతి ఒక్క పౌరుడు తన వంతు సహాయంగా బిఅర్ఎస్‌కు విరాళాలు అందించాలన్నారు. సిద్దిపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి హరీష్‌రావుకు అయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వ్యాపారులు, బిఅర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టిని అక్రమంగా రవాణ చేస్తున్న వాహనాల సీజ్

**బెజ్జంకి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** మండల పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి రవాణ చేస్తున్న మూడు టిప్పర్ లారీలను పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ అవుల తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మైనింగ్ సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా మట్టిని, ఇసుకను తరలిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం

**డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య**



చేప పిల్లలను వదులుతున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకటయ్య

**మిరుదొడ్డి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందని డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని భూంపల్లి పెద్దచెరువులో ఏడీ మల్లేశం, ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్, మండల టిఅర్ఎస్ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, మత్స్యశాఖ గ్రామ అధ్యక్షులు ఉడిది రాజుతో కలిసి చేప పిల్లలను వదిలారు. అనంతరం అయన మాట్లాడుతూ మత్స్యకారుల అర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం వంద శాత o సబ్సీడిపై ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. టిఅర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు కులవృత్తులకు పెద్ద పీట వేస్తుందన్నారు. ఒక లక్ష 32 వేల చేప పిల్లలను చెరువులోకి వదలడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు సబ్సీడిలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామ మత్స్యశాఖ కమిటీని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ ఉపాధ్యక్షులు బోయిని జగన్, టిఅర్ఎస్ నాయకులు బోయిని శ్రీనివాస్, దుబ్బరాజం, ఉలింగల నరేష్, బుచ్చయ్య, లింగాల వెంకటరెడ్డి, గంగపుత్ర, ముదిరాజ్ కుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకాగ్రతతో పరీక్ష రాసి లక్ష్యాన్ని చేరుకోవాలి : మంత్రి హరీష్

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్ర సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద సంఖ్యలో ఉద్యోగాలను భర్తీ చేస్తుందని..ఈ క్రమంలోనే గ్రూప్-1న పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేసిందని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఈనెల 16న జరిగే గ్రూప్-1 ప్రిలిమినరీ రాత పరీక్షను ఏకాగ్రతతో రాసి లక్ష్యాన్ని చేరుకోవాలని మంత్రి అకాంక్షించారు. పూర్తిస్థాయిలో పారదర్శకంగా ఉండేలా ప్రిలిమ్స్‌లో జంబ్లింగ్ విధానం బయోమెట్రిక్ అటెండెన్స్‌ను మొదటిసారిగా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పోస్టుల భర్తీలో అవకతవకలకు చోటు లేకుండా ఇంటర్వ్యూలను కూడా ఎత్తివేయడం జరిగిందన్నారు. ప్రణాళిక ప్రకారం కష్టపడి చదివిన వారికి తప్పకుండా అవకాశం ఉంటుందన్నారు. గ్రూప్-1 ఉద్యోగం సాధించిన ఎంతో మంది ఐఎఎస్, ఐపిఎస్ క్యాడర్లను పొందడంతో పాటు ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. ఏకాగ్రతతో పరీక్ష రాసి మంచి మార్కులతో అర్హత సాధించాలన్నారు. పడిన కష్టాన్ని వృధా పోనివ్వకుండా అత్మవిశ్వాసంతో పరీక్ష రాసి గమ్యాన్ని చేరుకోవాలన్నారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష రాసే అభ్యర్థులకు మంత్రి హరీష్‌రావు శుభాశీస్సులు అందించారు.

## జుంటుపల్లిలో ఇంటింటికీ మినరల్ వాటర్

**యాలాల అక్టోబరు 15,ప్రభాతవార్త :**

యాలాల మండలం జుంటుపల్లి గ్రామంలో రాష్ట్ర బిసి సంక్షేమ కమీషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ యువసేన ఆద్వర్యంలో శని వారం సేవా కార్యక్రమాలు చేపట్టారు.యువసేన సభ్యులు గ్రామంలో ప్రజలకు శుద్ధమైన మినరల్ వాటర్‌ను గ్రామంలో పంపిణీ చేశారు.యువసేన సభ్యులు భాను విజయ్, హరీష్, వెంకట్,శాంతప్ప తదితరులు సర్పంచు వెంకట్‌రెడ్డిఓ కలిసి ఇంటింటికీ మినరల్ వాటర్‌ను పంపిణీ చేశారు.వర్షాభావ పరిస్థి తుల దృష్ట్యా గ్రామ ప్రజలు అనారోగ్యం భారిన పడకుండా శుద్ధమైన మంచినీటిని పంపిణీ చేశారు.అపరిశుభ్ర నీటిని తాగడం వల్లే ప్రజలు అనారోగ్యం పాలవుతారని, శుద్ధమైనమంచినీటిని అందించాలనే ఉద్దేశ్యంతో శుభప్రద్ పటేల్ యువసేన ఇంటింటికీ తిరిగి వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీటిని అందిస్తున్నామన్నా రు.గ్రామస్తులందరూమంచినీటిని సద్వినియోగం చేసుకోవడం సంతోషకరమన్నారు.మున్ముందు యువసేన ఆద్వర్యంలో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**శామీర్‌పేట, అక్టోబరు 15,ప్రభాతవార్త**

హకీంపేట్ ఇందిరమ్మ కాలనీ (9వ వార్డు) కి చెందిన బాధితురా లు జరీనాకు సిఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయం మంజూరు కావటంతో ఆ చెక్కును తూంకుంట మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు ఆమెకు అందజేశారు. శనివారం శామీర్‌పేట మండ లం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్ 9వవార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన జరీనాకు ఆరోగ్యపరీక్షలు,వైద్య సేవలు పొందటానికి సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం 60వేల రూపాయలు మంజూరు అయినట్లు చైర్మన్ కె.రాజేశ్వర్‌రా వు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సిఎంరిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం మంజూరు అయినందున సద్వినియోగం చేసుకోవాలని ఆయన జరీనాకు సూచించారు.



రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలకు ఎంపికైన బేగంపేట పాఠశాల విద్యార్థులు

## రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలకు బేగంపేట పాఠశాల విద్యార్థుల ఎంపిక

**రాయపోల్,అక్టోబర్ 15 ప్రభాతవార్త :** విద్యార్థులకు మన దేశ సంస్కృతి, కలలపై విజ్ఞాన శాస్త్రంపై అవగహన ఉండాలని బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నవీన్ అన్నారు. శనివారం జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలను అన్‌లైన్‌లో నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాలోని 17 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సైన్స్ డ్రామా పోటీల్లో రాయపోల్ మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రథమ స్థానంలో నిలిచిన బేగంపేట పాఠశాల విద్యార్థులు ఈ నెల 19వ తేదిన హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన బేగంపేట పాఠశాల విద్యార్థులను, గైడ్ టీచర్ చిన్న బ్రహ్మయ్యను, మేకప్ మ్యాన్ రమేష్‌ను జిల్లా సైన్స్ అధికారి అభినందించారు

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**ములుగు, అక్టోబర్ 15 (ప్రభాతవార్త):** మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ములుగు ఎంపిటిసి లింగ హరిబాబు, మత్స్యకారుల సంఘం మండల అధ్యక్షుడు జోగిని రవిలు పేర్కొన్నారు. శనివారం వంటిమామిడి వ్యవసాయ మార్కెట్‌లో ములుగు, మాసాన్‌పల్లి, జప్తిసింగాయిపల్లి, అచ్చాయిపల్లి, అన్నసాగర్, కొత్తూరు గ్రామాల మత్స్య కారులకు ఉచితంగా ప్రభుత్వం అందజేసిన చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల కుల వృత్తుల ప్రజలకు ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్దపీట వేస్తున్నారని, గతంలో ఏ ప్రభుత్వం కూడా మత్స్యకారుల సంక్షేమం కోసం పట్టించుకోలేదని అన్నారు. తెరాస ప్రభుత్వం వచ్చాక కోట్ల నిధులు ఖర్చుపెట్టి చేపలను పంపిణీ చేస్తూ మత్స్య కారుల కుటుంబాలలో వెలుగులు నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నగేష్‌ముదిరాజ్, తీగుళ్ళ భూచక్రం, దామోదర్, మల్లేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో టిఆర్ఎస్ విజయం ఖాయం



లెంకలపల్లిలో ఎడ్ల బండిపై ప్రచారం నిర్వహిస్తున్న ఎంపిపి పాండుగౌడ్

**మర్కుక్, అక్టోబర్ 15 (ప్రభాతవార్త):** మునుగోడు నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికలో టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించడం ఖాయమని ఎంపిపి పాండుగౌడ్ తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలోని లెంకలపల్లి గ్రామంలో శనివారం మర్కుక్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు ఎంపిపి పాండుగౌడ్, ములుగు జెడ్‌పిటిసి అర్జున్‌గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, టిఆర్ఎస్ నాయకులు మేకల శ్రీనివాస్‌లు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటువేసి టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఎడ్ల బండిపై వెళ్తున్న రైతుతో కలిసి ఎడ్ల బండిపై ప్రయాణం చేస్తూ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని రైతులను కోరినట్లు వారు తెలిపారు.

## ఘట్‌కేసర్‌లో గ్రూప్-1 పరీక్షకు ఐదు కేంద్రాలు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** ఆదివారం జరగనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 పరీక్షకు ఘట్‌కేసర్ మండలంలో ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు నిర్వహించే జనరల్‌స్టడీస్, మెంటల్ ఎబిలిటీ పరీక్షకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 4,132 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కృతి కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 480 మంది, ఎదులాబాద్‌లోని మేఘ కళాశాలలో 480 మంది, చౌదరిగూడ విజయపురికాలనీలోని ప్రిన్స్‌టన్ మహిళా కళాశాలలో 700 మంది, అవుషాపూర్ విజ్ఞానభారతీ కళాశాలలో 1,440 మంది, పోచారం మున్సిపల్ యంనంపేట్‌లోని శ్రీనిధి కళాశాలలో 1,032 మంది చొప్పున పరీక్షలకు హాజరవుతున్నారు. ఈసందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అభ్యర్థులు ఎదైనా గుర్తింపు కార్డుతో పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలని అధికారులు సూచించారు.

## అయ్యప్పగుడి నిర్మాణానికి విరాళం

**-గురుబ్రహ్మ సతీష్ నాయర్ ఆధ్వర్యంలో పూజలు**

**నందిగామ అక్టోబర్15,ప్రభాతవార్త :**

నందిగామ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయం నిర్మాణ పనులకు పలువురు నందిగామ,కొత్తూరు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు,నాయకులు భక్తులు తమ వంతు సహాయంగా విరాళాలు అందజేస్తూ దైవ భక్తిని చాటుకుం టున్నారు.శనివారం గురుబ్రహ్మ శ్రీశ్రీశ్రీ సతీష్ నాయర్ గురుస్వా మి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొడిచర్ల ఎంపిటిసి సభ్యుడు రవిందర్ రెడ్డి రూ.51 వేలు విరాళం అందజేశారు.నందిగామకు చెందిన బంట్రుపు జంగ య్య గౌడ్ రూ.25వేలు,కోడిచర్ల దశరథ్ చారి రూ.21వేలు, సుభాన్‌పూర్ అర్చన లక్ష్మణ్ రూ.2116,కొడిచర్ల బాలక్రిష్ణారెడ్డి రూ.2300,కొడిచర్ల జంగయ్య యాదవ్ రూ.11000లు ఆలయ కమిటీకి అందజేశారు.ఆలయంలో అన్నదానం నవంబర్ 16 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అయ్యప్ప సన్నిదానంలో మాలలు అమ్మడం కోసం రూ.55వేలకు నర్సప్పగూడ కావలి మల్లేష్ ,కొబ్బరి కాయలు అమ్మొందుకు వాచ్‌మెన్ కృష్ణయలు కాంట్రాక్టు దక్కించుకున్నారు

## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**కొడంగల్,అక్టోబర్ 15ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేని పక్షంలో చట్టరీత్యా చర్య లు తప్పవని ఎస్సై రవిగౌడ్ అన్నారు.జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం స్థానిక వినాయక్ చౌరస్తా కూడలిలో నాకాబంధితో ముమ్మరంగా వాహనాలను తనిఖీలు చేపట్టారు.రోడ్డు మార్గాన వచ్చేపోయే ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు.నంబర్ ప్లేట్ లేని వాహనాలతో పాటు దృవ పత్రాలు లేని పలు 30 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్టేషన్‌కు తరలించారు.అనంతరం వాహన యజమానులకు ట్రాఫిక్ నిబంధనలపై కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వాహనాలు నడిపే వారు విధిగా డ్రైవింగ్ లైసెన్స్‌లు కలిగి ఉండాలని,అలాగే మద్యం సేవించి వా హనాలు నడిపితే కేసుల నమోదుతో కఠిన చర్యలు తప్పవన్నారు.వాటితో పాటు వాహ నాలకు సంభందించిన అన్ని దృవపత్రాలు కలిగి ఉండాలని సూ చించారు.

## భవన నిర్మాణానికి రూ. 4 కోట్లు మంజూరు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అభ్యాగులైన..ఒంటరి మహిళలకు మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక చొరవతో సిద్దిపేటలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఏర్పాటు చేయను న్నారు. భవన నిర్మాణం కోసం రూ.4 కోట్లు మంజూరు అయ్యాయి. మహిళలకు మనోధై ర్యం ఇచ్చి మానసికంగా పడే బాధ నుంచి ఉపశమనం పొందేలా వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ దోహదం చేయనుంది. సిద్దిపేట రూరల్ పోలీసు స్టేషన్ ప్రాంతంలో ఈ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ శాశ్వత భవన నిర్మాణాన్ని త్వరలోనే మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా శంకు స్థాపన చేయనున్నారు. వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లో కులం, మతం, వైవాహిక స్థితి లాంటి ఎటువంటి తేడా లేకుండా శ్రామిక మహిళలందరికీ అందుబాటులో ఉంచనున్నారు. వర్కింగ్ మహిళల పిల్లలు,బాలికలు 18 యేండ్ల వయస్సు వరకు అబ్బాయిలు 5 యేండ్లలోపు వారికి తల్లులతో హాస్టల్‌లో వసతి కల్పించనున్నారు.

### మహిళలకు అత్మీయ భరోసా..మనోధైర్యం

**మంత్రి హరీష్‌రావు**

వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ మహిళలకు ఎంతో భరోసాగా నిలుస్తుందని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. భర్త లేనిఇ భర్త వదిలి వెళ్లిన పిల్లలతో ఒంటరిగా ఉండే మహిళలకు ఉమెన్స్ హాస్టల్ ఎంతగానో మేలు చేస్తుందన్నారు. ఉపాధి చేస్తూ అర్థిక భారంతో ఎక్కడో ఉండే మహిళలకు వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేస్తామన్నారు.

## రైతులను మల్బరీ, అయిల్ ఫామ్ సాగు వైపు ప్రోత్సహించాలి

**శాస్త్రవేత్త ప్రవీణ్‌కుమార్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** చిన్న, సన్నకారు రైతులను మల్బరీసాగు వైపు మొగ్గ చూపేలా వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్త ప్రవీణ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాయలంలో శనివారం జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధ్వర్యంలో నియోజకవర్గ రైతులకు అయిల్ ఫామ్, పట్టు పరిశ్రమ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఒక ఎకరా మల్బరీ తోటలో ఉత్పత్తి చేసే పట్టుగుళ్ల ద్వారా యేడాదికి రూ.2.50 లక్షల నుంచి రూ.3.50 లక్షల వరకు అదాయం లభిస్తుందన్నారు. పెద్ద రైతులను అయిల్ ఫామ్ సాగువైపు మొగ్గు చూపేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గత యేడాది ఉత్పత్తి అయిన పట్టులో సిద్దిపేట నియోజకవర్గం నుంచి 50 శాతం ఉత్పత్తికావడం సంతోషంగా ఉందన్నారు. అయిల్ ఫామ్, పట్టు పరిశ్రమ సాగుకు అవసరమయ్యే పరికరాలు, నాణ్యమైన సీడ్ సబ్సిడీపై లభిస్తాయని సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవహగన సదస్సులో టిఅర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాక్రిష్ణశర్మ, ప్రజాప్రతినిధులు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన

**రక్తదానం చేసిన 81 మంది యువకులు**

**ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు అందజేత**

**గుమ్మడిదల, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** రక్తదానం ఆపదలో ఉన్నవారికి ప్రాణం పోస్తుందని గుమ్మడిదల వివేకానంద స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు సరెడ్డి బిక్షపతిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం భారతరత్న మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి పురస్కరించుకొని మండలంలోని బొంతపల్లి మార్కెట్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన రక్తదాన శిబిరంలో స్థానిక యువకులతో కలిసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ఏర్పాటు చేసి పదవ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాలతో పాటు, శాస్త్రచికిత్సల సమయంలో రక్తం లేక ఇబ్బందులు పడుతుంటారని వారి ఇబ్బందులను తొలగించేందుకు ఈ మెగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. 3 నెలలకొకసారి రక్తదానం చేయడం పట్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అపూర్వ స్పందన రావడంపట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ రక్తదాన శిభిరంలో యువకులు దాదాపు 81 మంది రక్తదానం చేశారన్నారు. రక్తదానం చేసిన యువకులకు ప్రత్యేకంగా సర్టిఫికెట్లు అందజేశారు. వివేకానంద స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యుల సహకారంతో ఉచిత పరీక్షలు, మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుకర్ డాక్టర్ మానస డాక్టర్ హౌస్ ఎంపిహెచ్ఓ శ్రీనివాస్ ఏఎన్ఎం మాణెమ్మ ఆశ వర్కర్ సౌజన్యంతో ఈ కార్యక్రమం దిగ్విజయం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు బిక్షపతి కృష్ణ కిషోర్ గౌడ్, ఈశ్వర్ కాళిదాస్ రాజు, కే ఈశ్వర్, నాయకులు ఎంపీటీసీ నాగేందర్ గౌడ్, బిజెపి నాయకుడు గిద్దేరాజు, నాయకుడు చిమ్ములు గోవర్ధన్‌రెడ్డి, లోకేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ సమితి సభ్యులు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో అన్ని సమస్యలే.. పట్టించుకోని అధికారులు

**ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు**

**అల్లాదుర్గం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా విద్యాబోధన జరిగితే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు కంచరి బ్రహ్మం, నాయకులు కాలరాములు అన్నారు. శనివారం అల్లాదుర్గం బాలికల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పేరెంట్స్ కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల ఆవరణ వెనుకభాగంలో మురికి నీరు చెరువులు నిండి ఉండడం వల్ల పాఠశాల భవనం ప్రమాదం అంచునవున్న, సంబంధింత శాఖ అధికారులు పట్టింపులు లేవని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం మన ఊరు-మన బడి విభాగంగా ఈ పాఠశాలకు నిధులు కేటాయించిన పనులు జరగకపోవడం అన్యాయం అన్నారు. పాఠశాలలో పందులు సంచరించడం, అపరిశుభ్రత వల్ల విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు కలిగే ఆస్కారం ఉందని ఇలాంటి సమస్యలనను బాధ్యతగల వారు పట్టించుకోకపోవడం మంచిది కాదని వెంటనే పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనిపై మండల విద్యాధికారి చర్య తీసుకోకపోతే బాలల హక్కుల కమిషన్, మానవ హక్కుల కమిషన్లకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని వెంటనే బాలికల పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలనను పరిష్కరించాలని వారు కోరారు. అలాగే ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండడం వల్ల ఈ భవనాన్ని బాలుర ప్రాథమిక పాఠశాలలో మార్పు చేయాలని పాఠశాల పేరెంట్స్ కమిటీ తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ యాదయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, చాకలి బేతయ్య, లక్ష్మణ్, వడ్ల బ్రహ్మం తదితరులు ఉన్నారు.

## మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్ సేవలు చిరస్మరణీయం

**శామీర్‌పేట, అక్టోబరు 15, ప్రభాతవార్త**

మాజీ రాష్ట్రపతి,భారతరత్న ఎపిజె అబ్దుల్‌కలామ్ సేవలు చిరస్మరణీయమని కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్ పేర్కొన్నారు. శనివారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్ 91వ జయంతి సందర్భంగ ఆయన చిత్రపటా నికి పూలమాల వేసి ఆయనతో పాటు పలువురు నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ ఎండి అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ దేశానికి అందిం చిన సేవలు మహాగొప్పవన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. దేశసేవల కోసం నిరంతరం కృషి చేసిన మహానీయులు అబ్దుల్‌కలామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, కెసిఆర్‌సేవాదళం మండల అధ్యక్షులు ఎండి నిసార్‌ఆహ్మద్‌ఖాన్, నాయకులు అంజనేయులు,శ్రీకాంత్,శివగౌడ్,కృష్ణ, ఫారూఖ్,అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్ ఫూ మాస్టర్‌లకు శిక్షణ

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 15, (ప్రభాతవార్త):**

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శనివారం కుంగ్ ఫూ మాస్టర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మాస్టర్ రమేష్ తెలిపారు. అస్సాం రాష్ట్రానికి చెందిన కింగ్ శూ దాస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ ఇచ్చిన ట్లు ఆయన పెర్కొన్నారు. కిక్స్, పంచులు, బేసిక్ సెల్ఫ్‌డిఫెన్స్‌లు చూపించి అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంగ్ ఫూ మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ మహేష్‌గుప్త, రమాకాంత్‌రెడ్డి

## ఏపిజె అబ్దుల్ కలాంకు నివాళులు

**శివ్వంపేట, అక్టోబర్15 ప్రభాతవార్త:** మాజీ రాష్ట్రపతి, భరతరత్న అవార్డు గ్రీత దివంగత ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మండలంలోని ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు శనివారం మాట్లాడుతూ నివాళులు అర్పించారు. అబ్దుల్ కలాం భారత అణు పితామహుడని, భారత దేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి అని వారు కొనియాడారు. దేశ ప్రతిష్ట కోసం తపించిన అసమాన దేశ భక్తుడని, నేటి యువతకు మార్గదర్శకుడని వారు అభిప్రాయపడ్డారు. అబ్దుల్ కలాంకు నివాళులు అర్పించిన వారిలో ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఎంపీపీ ఉపాధ్యక్షులు రమాకాంత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, సంఘ సేవకులు బండారి గంగాధర్, జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్, సర్పంచి సోని రవి నాయక్, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు తాటి పవన్ కుమార్ గుప్త, రైతు విభాగం అధ్యక్షులు అక్కమొళ్ల మైసయ్య యాదవ్, మైనార్టీ విభాగం అధ్యక్షులు షఫీయోద్దీన్ తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



చెక్కును అందజేస్తున్న సర్పంచి చంద్రకళ శ్రీశైలం యాదవ్

**శివ్వంపేట, అక్టోబర్15 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు నిరుపేదలకు వరంగా నిలుస్తున్నాయని పెద్దగొట్టిముక్కల సర్పంచి చంద్రకళ శ్రీశైలం యాదవ్ అన్నారు. రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునతారెడ్డి సహకారంతో ఇరువురు కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు అయ్యాయని ఆమె గుర్తు చేశారు. పెద్దగొట్టిముక్కల గ్రామానికి చెందిన మస్కూరి లక్ష్మి కుటుంబానికి 40 వేల రూపాయలు, గండా లక్ష్మి కుటుంబానికి 48 వేల రూపాయల చెక్కులను అందజేశామని సర్పంచి చంద్రకళ శ్రీశైలం యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మహేష్‌గుప్త, వార్డు సభ్యులు ప్రభాకర్‌గౌడ్, నాగరాజు యాదవ్, ఎలేందర్‌చారి, నాయకులు ఎం. నర్సారెడ్డి, జి. నర్సింలు, మల్లేష్, పెంటయ్య తదితరులు ఉన్నారు.

## దివంగత సర్పంచి కుటుంబాన్ని పరామర్శించిన మహేష్‌గుప్త



రూప్లా తండా సర్పంచి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మహేష్‌గుప్త

**శివ్వంపేట, అక్టోబర్15 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం రూప్లా తండా గ్రామ పంచాయితీ సర్పంచి దివంగత మాలోతి మోతి కుటుంబాన్ని మండల జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనారోగ్యంతో సర్పంచి మాలోత్ మోతి మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త బాధితుల ఇంటికి వెళ్లి అధైర్యపడవద్దని, అందుబాటులో తాను ఉంటూ సహకరిస్తానని భరోసా ఇచ్చారు. మహిళా సర్పంచిని కోల్పోవడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ సర్పంచి రూప్లా నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు శేఖర్‌గౌడ్ తదితరులు ఉన్నారు. సంతాపం తెలిపిన వారిలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రమాకాంత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి తదితరులు ఉన్నారు.

## మంజీరా పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**

**-కొల్చారం ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్**

**కొల్చారం, అక్టోబర్15 ప్రభాతవార్త:** మంజీరా పరివాహక గ్రామాల ప్రజలు, రైతులు, చేపల వేటకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని కొల్చారం ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. వరి పంట కోత దశకు వచ్చినందున ధాన్యాన్ని రోడ్లపై ఆరబోస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొల్చారంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సింగూరు నుండి 20 వేల క్యూసెక్కుల నీటిని వదల డంతో వరద ఉధృతి తీవ్రంగా ఉందని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ మంజీరా పరివాహక ప్రాంతాల ప్రజలు, రైతులు ఆ ప్రాంతాల వైపు వెళ్లవద్దని సూచించారు. రైతులు రోడ్లపై వరి ధాన్యం ఆరబోస్తే చట్టరీత్యాలు చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. రైతులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అఖిల పక్షాల నాయకులు పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.



హనుమాన్ చాలీసా పారాయణం, ప్రత్యేక పూజలు చేస్తున్న మహిళలు భక్తులు

## ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం

**నర్సాపూర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలోశనివారం హనుమానన చాలీసా పారాయణం శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలను ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుదాకర్‌చారి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈమేరకు అన్నదానం, పూజా కార్యక్రమాలను భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి అబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలతో పాటు నర్సాపూర్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణమ్,లలిత సహస్రాపారాయణమ్, లింగాష్టకమ్,వంటి పఠించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం అన్నదానం నిర్వహించగా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి,ఆర్యవైశ్య మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌కు తగిన గుణపాఠం చెబుతారు

**మున్సిఫల్ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు మురళీయాదవ్**



సమావేశంలో మాట్లాడుతున్న మురళీయాదవ్ తదితరులు

**నర్సాపూర్,అక్టోబర్ 15 .ప్రభాతవార్త:.** మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలవుతుందని మునుగోడు ప్రజలు సిఎం కెసిఆర్‌కు తగిన గుణపాఠం చెబుతారని నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు మురళీయాదవ్ అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మునుగోడు ప్రజలకు ఓటుకు లక్ష ఇచ్చినా టిఆర్ఎస్ పార్టీ నుండి బరిలో ఉన్న అభ్యర్థి గెలిచే పరిస్థితి లేదన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలను ఎండగట్టి ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సాధన ఉద్యమం లోపోరాటాలు, చేసి ప్రాణత్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాదించుకుంటే ప్రస్తుతం కుటుంభ పాలన చేస్తు కొడుకు, కూతురు, అల్లుడు ప్రభుత్వాన్ని ఏలుతున్నారని ఆరోపించారు.అంతేగాక మనుగోడులో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీల నాయకులను కొనుగోళ్ళ పర్వం కొనసాగుతుందని అన్నారు. సిఎం కెసిఆర్ గడీలపాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. దీంతో మునుగోడు ప్రజలు బిజెపి పార్టీ అభ్యర్థి రాగోపాల్‌రెడ్డి గెలిపించడం ఖాయమని అన్నారు.ఈ మేరకు మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయం సాధిస్తుందన్నా ధీమాను ఆయన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమం లో మున్సిఫల్ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు మురళీయాదవ్ తో పాటు కౌన్సిలర్‌గోడ రాజెందర్, బిజెపి నాయకులు బాల్‌రెడ్డి,నాగప్రభుగౌడ్, రవిందర్‌యాదవ్, బిక్షపతి, నిఖిల్‌గౌడ్,నవీన్, రాజు, ఆదిలింగంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బివిఆర్ఐటిలో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు



వేడుకల్లో బాగంగా నూతన కంప్యూటర్ బ్లాక్‌ను ప్రారంబిస్తున్న పద్మభూషణ్ అవార్డు గ్రహీత భారత్ బయోటెక్ జెఎండి డాక్టర్ సుచిత్రా ఎల్లా, విష్ణు విధ్యా సంస్థల చైర్మన్ కెవి.విష్ణురాజు తదితరులు.

**నర్సాపూర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** విధ్యార్థులు నూతన ఆవిష్కరణలు, పరిశోదనలతో దేశానికి ఉపయోగ పడే ఆవిష్కరణలు చేసి దేశాబివృద్ధికి పాటుపడాలని పద్మభూషణ్ అవార్డు గ్రహీత బారత్ బయోటెక్ జెఎండి డాక్టర్ సుచిత్రా ఎల్లా పేర్కొన్నారు. నర్సాపూర్‌లో బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలను 1997 సంవత్సరంలో నెలకొల్పి నేటికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంది ఈసందర్బంగా ఈకళాశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సిల్వర్ జూబ్లీ వేడులకు ముఖ్య అతిథిగా పద్మభూషణ్ అవార్డు గ్రహీత భారత్ బయోటెక్ జెఎండి డాక్టర్ సుచిత్రా ఎల్లా పాల్గొనగా విష్ణు విధ్యా సంస్థల చైర్మన్ కెవి.విష్ణురాజు తదితరులు పాల్గొన్నారు. ఈకళాశాలలో నూతనంగా నిర్మించిన కంప్యూటర్ బ్లాక్ ను ప్రారంబించారు. ఈ భవనానికి డాక్టర్, ఈ. లక్ష్మినర్సయ్య మెమోరియల్ సిల్వర్ జూబ్లీ బ్లాక్ అని నామకరణం చేశారు. ఈసందర్బంగా పద్మభూషణ్ అవార్డు గ్రహీత బారత్ బయోటెక్ జెఎండి డాక్టర్ సుచిత్రా ఎల్లా మాట్లాడుతూ బివిరాజు ఒక ఉన్నతమైన ఆశయం కోసం విధ్యకోసం కృషి చేశారని ఆయనలాం టి వారు మనందరికి స్ఫూర్తి దాయకమని అన్నారు.విధ్యార్థులు దేశానికి ఉపయోగ పడే ఆవిష్కరణలు చేసి దేశాబివృద్ధికి పాటుపడాలని ఆమె వివరించారు. కాగా తమ సంస్థ భారత్ బయోటెక్ ఉత్పత్తి చేసిన కోవాక్సిన్ కోవిడ్ నిరోధక ఇంజక్షన్స్ ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చిందన్నారు.ఈమేరకుఇది ఇప్పటి కష్టం కాదని 25 సంవత్స రాల కృషి ఫలితమన్నారు.దేశానికి ప్రజలకు ఉపయోగపడే వాక్సిన్‌ల పరిశోధనలు చేస్తున్నామన్నారు. కాగా ఈ 25 సంవత్సరాలలో రెండు వాక్సిన్‌లు తయారు చేసినట్లు తెలిపారు. ఈమేరకు ఈ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో బాగంగా విధ్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించగా పలువురిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలోవిష్ణు విధ్యా సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, సెక్రటరీ ఆదిత్యవిశ్వం, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మిప్రసాద్‌లు పాల్గొ నగా కళాశాల మేనేజర్స్ బాపిరాజు, అశోక్‌రెడ్డి పర్యవేక్షణలో ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుగగా కళాశాల విధ్యార్థి విధ్యార్థులు పాల్గొన్నారు.



పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజిత

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న**

**హుస్నాబాద్,అక్టోబరు15,ప్రభాతవార్త :** పరిశుభ్రతతో పాటు ప్రజలు రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండేలా తమ పరిసరాలను చూసు కోవాలని ఇందుకు గాను తడి పొడి చెత్తల విషయంలో ప్రజలు పాటించే అంశాలను గురించిశివాజీ,ప్రగతినగర్ వార్డుల ప్రజలకు హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న శనివారం అవగాహన కల్పిం చారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మహిళలు తమ ఇండ్లలోనే చెత్తతో హోంకంపోస్టు ఎరువు ఎలా తయారు చేసుకోవాలో ప్రజలకు సూచించారు. హానికరమైన చెత్తను వేరు చేయాలని సూచిస్తూ మురికికా లువల్లో చైను వేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుంకి రాజమల్లయ్య, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి,ఎండి అయూబ్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ నాగరాజు, పర్యావరణ ఇంజనీర్ రవికుమార్,జవాన్లు సారయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి



ఎల్లయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

**హుస్నాబాద్,అక్టోబరు15,ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాట యోదుడు,కమ్యూనిస్టు పార్టీ నాయకుడు సావుల ఎల్లయ్య 4వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డిల అమరుల అభవన్‌లో పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అనంతరం మాట్లాడుతూ సావుల ఎల్లయ్య ఆశయ సాధనకోసం నేటి యువత కృషి చేయాలన్నా రు.ఈ కార్యక్రమంలో జాతీయ మహిళ సమాఖ్య జిల్లా నాయకురాలు శోభ,నాయకులు నిర్మల ,మల్లారెడ్డి, అక్బర్,ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతకింది కుమార్,గడిపె సుజిత్ పాల్గొన్నారు.

## మహిళారక్షణ చట్టాలపై చిన్నారులకు అవగాహన

**హుస్నాబాద్,అక్టోబరు15,ప్రభాతవవార్త :** ఈవ్‌టీజింగ్, ఉమెన్‌ట్రాఫికింగ్, బాల్యవివాహాలు,మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలతో పాటు ర్యాగింగ్, గుడ్‌టచ్,బ్యాడ్‌టచ్,షీటీంల ప్రముఖ్యతను తెలియచేసేందుకు శనివారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లోని చిన్నారులకు షీటీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా ఏఎస్ఐ మల్లేష ం ఆధ్వర్యంలోని బృందం పాఠశాలలను సందర్శించి అవగాహన కల్పించారు.ఆపద సమయంలో 100కు డయల్ చేయలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో షీటీం బృందం సభ్యులు రజిత,దుద్యానాయక్,కరుణాకర్,మహేష్,పాఠశాల ప్రిన్సిపాల్ బండారు మనీలతో పాటు అధ్యాపక బృదం తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్య సాధనకు కృషి చేయాలి

**-జిల్లా విద్యాధికారి కే శ్రీనివాస్**



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి

**హుస్నాబాద్,అక్టోబరు15,ప్రభాతవార్త :** విద్యార్థి దశలోనే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్య సాధన కోసం విద్యార్థులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి కే శ్రీనివాస్ అన్నారు.శనివారం రోజున మన ఊరుమన బడి కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు హుస్నాబాద్‌లోని మోడల్ స్కూల్,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలలో జరిగే పనులను సందర్శించిన ఆయన జరుగుతున్న పనులను పరిశీలించారు.అనంతరం మధ్యాహ్న భోజనం అమలు తీరును గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల విద్యాధికారి టి దేశిరెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ సుభాష్‌గౌడ్

## చందంపేటలో ఇంట్లో చోరీ

**చిన్నశంకరంపేట,అక్టోబర్ 15, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం చందంపేట గ్రామంలో గుర్తుతెలియని దుండగులు చోరికి పాల్పడినట్లు ఎస్ఐ సుభాష్‌గౌడ్ శనివారం తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన వడియారం నాగులు,సత్తవ్వలు శ్రుకవారం ఉదయం ఇంటికి తాళం వేసి కూలీపనులకు వెళ్లారు.కూలి పనులు ముగించుకోని రాత్రి ఇంటికి చేరుకున్నారు. బీరువాను తెరిచి చూడగా అందులోని బట్టలు చిందరవందరగా పడి ఉండటాన్ని గమనించింది. బీరువాలో దాచిన నగదు 30వేల రూపాయలు, 30తులాల వెండి, ఐదు తులాల బంగారం దుండగులు ఎత్తుకెళ్లినట్లు గమనించారు. వెంటనే స్థానికి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి ఎస్ఐ సుభాష్‌గౌడ్ చేరుకోని పరిశీలించారు. బాదితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు. తెలిసిన వారే దోంగతనం చేసి ఉంటారని బాదితులు అనుమానం వ్యక్తం చేశారు. కష్ట పడి సంపాదించిన డబ్బు, బంగారం, వెండి దోంగలు ఎత్తుకెళ్లడంపై ఆ దంపతులు బోరున విలపించారు.

## బాధిత కుటుంబాలను ఆదుకున్న జెడ్పీటీసీ మహేష్‌గుప్త

**శివ్వంపేట, అక్టోబర్15 ప్రభాతవార్త:** శివ్వంపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించడంతో పాటు ఆర్థిక సహాయం అందించి నిత్యావసర సరుకులు కూడా అందజేసిన జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త ఉదార స్వభావ మిది. మండల పరిధిలోని శంకర్ తండాకు చెందిన మాలోత్ జెమిని, అదేవిధంగా భీమ్లా తండాకు చెందిన గుగులోత్ లక్ష్మణ్ అనే వ్యక్తులు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి ఇళ్లకు వెళ్లిన మహే ష్‌గుప్త 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించి నిత్యా వసర సరుకులు కూడా అందజేశారు. ఆపదలో ఉన్న వారిని తప్ప కుండా ఆదుకుంటానని ఆయన భరోసా కల్పించారు. ఆయన వెంట ఉసిరికపల్లి సర్పంచి బాబురావు, భీమా తండా సర్పంచి చెన్నా నాయ క్, ఉప సర్పంచులు ఎం. నవీన్, విఠల్, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీని వాస్‌గౌడ్, సీనియర్ నాయకులు కృష్ణారావు, భిక్షపతిగౌడ్, భాస్కర్ నాయక్, నజీర్ తదితరులు ఉన్నారు.

## బొడ్మట్‌పల్లిలో అబ్దుల్‌కలాం జయంతి



పూల మాలాలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**టేక్మాల్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి గ్రామంలో శనివారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలను లీడ్‌ఇండియా కో-ఆర్డినేటర్ కొటంగారి శంకరయ్య, అబ్దుల్ కలాం యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వక్తలు మాట్లాడుతూ కలలు కనండి వాటిని సాకారం చేసుకొండి అంటూ అబ్దుల్‌కలాం చేసిన వ్యాఖ్యలు చిరస్మరణీయమన్నారు. దేశానికి ఈయన చేసిన సేవా కార్యక్రమాలు మరువ లేనివన్నారు. యువత ఈయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఇందులో గ్రామ సర్పంచ్ కలాలి స్వరూప దశరత్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు శాబొద్దీన్, శ్రీనివాస్, దామోదర్, విఠల్, పాండు, రాజు, హమీద్, పాపయ్య, శివకుమార్, సిరాజ్‌యోద్దీన్, పెంటయ్య, జైపాల్ తదితరులున్నారు.

## రక్తదానం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**కొల్చారం, అక్టోబర్15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగాయిపేట గ్రామానికి చెందిన కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు దర్జి రాజు అత్యవసర సమయంలో మెదక్ ఏరియా ఆసుపత్రిలో శనివారం గర్భిణి స్త్రీకి రక్తదానం చేయడం జరిగింది.

అల్లాదుర్గంలో మూడు అంతస్తుల భవనంపై పిడుగుపడి గోడ ధ్వసం

## విద్యుత్‌వైర్లపై గోడ శిథిలాలు పడి కరెంట్ అంతరాయం

**అల్లాదుర్గం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గంలో శనివారం నాడు కురిసిన భారీ వర్షంతో మూడు అంతస్థుల భవనంపై పిడుగుపడడంతో భవనం గోడ కూలి విద్యుత్ తీగలపై పడడంతో తీగలు తెగిపోయాయి. దీంతో అప్పట్లో కరెంట్ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. భారీ శబ్దంతో కూడిన పిడుగుపడడంతో అల్లాదుర్గంకు చెందిన గొల్ల సత్యనారాయణ మూడు అంతస్థుల భవనంపై కొనభాగాన పడడంతో గొడకూలి స్థాంబానికి ఉన్న విద్యుత్ వైర్లపై పడింది. వెంటనే విద్యుత్ వైర్లు తెగికిందపడడంతో ఆ సమయంలో రోడ్డుపై నుండి ఎవరు పోకపోవడంతో ప్రమాధం తప్పింది. దీంతో మూడు గంటలపాటు కరెంట్ అంతరాయం జరిగింది.

## క్రీడాకారులకు క్రీడ దుస్తుల పంపిణీ

**కౌన్సిలర్ కాటం శోభరఘురామ్**

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు స్ఫూర్తితో క్రీడాకారులకు క్రీడ దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని పట్టణ మున్సిపల్ పరిధిలోని 42వ వార్డు కౌన్సిలర్ కాటం శోభరఘురామ్ అన్నారు. పెద్దపల్లిలో మూడు రోజుల పాటు జరిగే రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీలలో పాల్గొనడానికి జిల్లా నుంచి వెళ్తున్న క్రీడాకారులకు శనివారం జిల్లా కేంద్రంలో క్రీడ దుస్తులను అందజేసి అమె మాట్లాడారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అలాగే అన్ని క్రీడల్లో సైతం సిద్దిపేట క్రీడాకారులు ముందుకుసాగుతున్నారని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికే క్రీడాకారులకు క్రీడ దుస్తులను పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ



దుస్తులను పంపిణీ చేస్తున్న దృశ్యం

కనబరిచి జాతీయ స్థాయిలో రాణించి సిద్దిపేట జిల్లాకు మంచి పేరు తేవాలని అమె అకాక్షించారు. కార్యక్రమంలో జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు కాటం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి క్యాతం రాజ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యాయులు లింగారెడ్డి, గొట్టిపర్తి శ్రీనివాస్, తల్లిదండ్రులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్‌ముట్టడించిన రైతులు

**విద్యుత్ సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం**

**అల్లాదుర్గం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మందాపుర్, ముప్పారం గ్రామాలకు చెందిన రైతులు, నాయకులతో కలిసి శనివారం ముట్టడించారు. గత ఎన్నో ఏండ్లుగా తమ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని పలు సందర్భాల్లో అధికారులకు విన్నవించినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అగ్రహించిన గ్రామస్థులు సబ్‌స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. ఏఈ అప్పల్ నాయుడు అందుబాటులో లేకపోవడంతో సిబ్బందిని నిలదీసి, ఆగ్రహంతో పవర్ సప్లయ్ పీడర్‌ను ఆఫ్ చేశారు. మూడు గ్రామాలకు ఐదు తాండాలకు ఒకే పీడర్ ఉండటంతో ఎక్క సమస్యక వచ్చినా అన్ని గ్రామాల ప్రజలు చీకట్లోనే ఉండాల్సిందేనని, సమయం సందర్భం లేకుండా కరెంటు కోతలు విధిస్తున్నారని గ్రామస్థులు వాపోయారు. అధికారుల నిర్లక్ష్యానికి తోడు, కాంట్రాక్టర్ శ్రీధర్ తోడవడంతో తమ కష్టాలు ఎక్కువైయ్యాయని, ఏవైనా నూతన ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయాలన్నారు. కరెంట్ తీగలు రిపేర్ చేయండి అని చెప్పిన నెలల తరబడి వేసి చూడాల్సిన పరిస్థితి దాపురించిందని వారు ఆవేధనవ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌ను మార్చాలంటూ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని అధికార పార్టీ సర్పంచ్‌లు తమ ఆవేదన వ్యక్తం చేశారు.



విద్యుత్ అధికారులను నిలదిస్తున్న రైతులు

**PUBLIC NOTICE**

The General public hereby informed that **Sri. PEDDA GOLLA SRINIVAS S/o. Late. Sri. PEDDA GOLLA BEERAIAH** aged about 45 years, Occ: Business, R/o. H.No.1-10-28/252/1/68/A, No.3, Nagarjuna Nagar Colony, Secunderabad, Telangana State., has approached the Kushaiguda Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. PEDDA GOLLA SRINIVAS** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY - I**

All that the Open Plot No. 530/A, admeasuring 150 Sq. yds., or equivalent to 125.41.5 Sq. mts., in forming part of Survey No. 409/Part, Situated at Peerlapally Village, Jagadevpur Mandal, Siddipet District, Telangana State and bounded by:NORTH : Plot No. 530/B SOUTH : Plot No. 529, EAST : 40' Wide Road, WEST : Plot No. 525/Part.

**SCHEDULE OF THE PROPERTY - II**

All that the Open Plot No. 530/B, admeasuring 150 Sq.yds., or equivalent to 125.41.5 Sq.mts., in forming part of Survey No.409/Part, Situated at Peerlapally Village, Jagadevpur Mandal, Siddipet District, Telangana State and bounded by: NORTH: Plot No. 530/C SOUTH: Plot No.530/A, EAST: 40' Wide Road, WEST: Plot No.525/Part.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor,
Srinivasa Heights Apts, Uppal,
Hyderabad-39. Cell: 9346666438

# ఆర్టీసీలో ఉద్యోగ అవకాశాలు

**కంటోన్మెంట్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** డిగ్రీ పూర్తి చేసి టీఎస్ ఆర్టీసీలో పనిచేయడానికి ఆసక్తిగల నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సి.హెచ్.వెంకన్న తెలిపారు. శనివారం జెబిఎస్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టీఎస్ ఆర్టీసీలో 150 నాన్ ఇంజనీరింగ్ ఉద్యోగ భర్తీ, అప్రెంటిస్ నియా మకాల కోరకు బిఎస్సీ, బికాం, బిఏ, బిసిఏ చదివిన పట్ట భద్రులు ఈ నెల 22లోపల టీఎస్ ఆర్టీసి వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సికింద్రాబాద్ రీజినల్ పరిధిలో 18 మంది నాన్ ఇంజ నీరింగ్, అప్రెంటిస్ పోస్టులు ఖాళీ ఉన్నాయని ఆయన తెలిపారు. మేడ్చల్, హైదరాబాద్, రంగారె డ్డి, సంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## తెలంగాణలో రాహుల్ భారత్ జోడోను స్వాగతించాలి
### - టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** రాహుల్ చేపట్టిన భారత్ జోడో యాత్రను యువత స్వాగతించాలని తెలంగాణ పిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీలో మైనారిటీ నాయకుడు షకీల్ దయాని ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ జోడో యాత్ర క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు శనివారం బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అమరేందర్‌రెడ్డి విజేతలకు ట్రోఫీలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్ భారత్ జోడో యాత్రకు మద్దతుగా క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం హర్షణీయమని అన్నారు. అయితే తెలంగాణలో రాహుల్ భారత్ జోడో యాత్రను విజయవంతం చేయడానికి యువత పెద్ద ఎత్తున కదిలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి నిజాముద్దీన్, జల్‌పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఛైర్మన్ హమీద్ బామ్, పార్టీ నాయకులు శ్యామ్‌రావు ముదిరాజ్, వంగేటి మధుసూదన్‌రెడ్డి, అరవింద్, అబ్దుల్ బారి, ఖాద్రి, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న యెల్మేటి అమరేందర్‌రెడ్డి

## నిధులు ఎన్ని వెచ్చిస్తున్నారన్నది ముఖ్యం కాదు సమస్యలు పరిష్కారమే లక్ష్యం : మంత్రి తలసాని

**సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** నిధులు ఎన్ని వెచ్చిస్తున్నారన్నది ముఖ్యం కాదని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం వివిధ శాఖల అధికారులతో కలిసి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ జెక్ కాలనీలో పర్యటించారు. ప్రతి ఆదివారం ఎర్రగడ్డ సంత నిర్వహణలో భాగంగా జెక్ కాలనీలో కూడా ఇష్టానుసారంగా దుకాణాలు ఏర్పాటు చేయడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు మంత్రికి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జెక్ కాలనీ ప్రజల సమస్యలను అన్ని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ కార్పోరేటర్ కొలన్ లక్ష్మీబాల్‌రెడ్డి, జెక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్య శంకర్‌రెడ్డి, సెక్రటరీ మల్లు ప్రసాద్, డిఆర్ఓ నిర్మాలా, బాలానగర్ డిసిపి సందీప్, వాటర్‌వర్క్స్ డిఓపి కృష్ణ, ఏసిపి గంగారావ్, ట్రాఫిక్ సిఐ నరహరి, సనత్‌నగర్ సిఐ ముత్తు యాదవ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

## 27న నారాయణగూడలో సదర్

**అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** దీపావళి పండుగను పురస్కరించుకుని ఈనెల 27వ తేదిన నారాయణగూడలో ప్రధాన సదర్ ఊరేగింపు కొనసాగుతుందని గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు, యాదవ్ సంఘం ప్రతినిధులు వుశ్కెల. పాండుయాదవ్, యాదవ్‌సంఘం చైర్మన్ చిట్టబోయిన నందకిషోర్‌యాదవ్‌లు తెలిపారు. జంట నగరాలలో సదర్ నిర్వహించే నిర్వాహకులను, యాదవ్ పెద్దలతో కలిసి, జాంబాగ్ యాదవ్ సంఘం భవనంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. 25వ తేదిన సూర్యగ్రహణం ఉన్నందున, ఎక్కడ ఎలాంటి సదర్లు ఉండవన్నారు. 26న సైదాబాద్, ఖైరతాబాద్, అమీర్‌పేట్, కార్వాన్, లాల్‌దర్వాజ, ఆసిఫ్‌నగర్, బజార్‌ఘాట్, పురానాపూల్, గొల్లకిడికి తదితర ప్రాంతాలల్లో సదర్లు జరుపుకోవచ్చునన్నారు. 27న నారాయణగూడలో ప్రధాన సదర్ జరుపుకుని, ఐక్యతను చాటుకుందామని యాదవులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధప్రాంతాలనుంచి వచ్చిన యాదవులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వి.పాండుయాదవ్

## జాతీయస్థాయి చెస్‌టోర్నిలో అమయ అగర్వాల్ ఉత్తమప్రతిభ
### - ఎంపిఎల్ చెస్ ఛాంపియన్ షిప్‌లో 2వస్థానం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** మెదడుకు పదునుపెట్టి, ఎత్తుకు పైఎత్తులతో చెస్‌లో అతి తక్కువ సమయంలోనే జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తుంది. ఆమయ అగర్వాల్ గుజరాత్..అహమ్మదాబాదద్‌లో జరిగిన 35వ ఎంపిఎల్ ఇండియన్ నేషనల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో అండర్ -8విభాగంలో ఎనిమిదవ స్థానం తెలంగాణ తరపున రెండవ స్థానాన్ని, అవార్డు, నగదు బహుమతి పొందింది. అమయ పొందిన అవార్డు వివరాలను శనివారం ఏకాగ్ర చెస్ అకాడమీ కోచ్ సందీప్‌నాయుడు జూబ్లీహిల్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరించారు. బంజారాహిల్స్‌కు చెందిన అమయ ఏకాగ్రా చెస్ అకాడమీలో కొద్దినెలలక్రితమే శిక్షణ తీసుకుందన్నారు. తక్కువ సమయంలో ఎన్నో ఛాంపియన్‌షిప్స్‌ను సాధించి జాతీయ స్థాయి వెళ్ళిం దన్నారు. అహ్మదాబాద్‌లో చూపిన ప్రతిభకు అండర్-8 ఏషియన్, అండర్ -8వరల్డ్ క్యాడెట్‌కు అర్హత సాధించిందని తెలిపారు. ఎంతో ఏకాగ్ర తగా ఆటను ఆడే అమయ హేమాహేమీలతో రాణించిన తీరు అకట్టుకుం దన్నారు. అమయ అతిత్వరలో చాంపియన్ అవుతుందని సందీప్‌నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.


కోచ్ సందీప్‌నాయుడుతో అమయ అగర్వాల్

## రాజకీయ జన్మనిచ్చినపార్టీకి బూర ద్రోహం చేశారు
### టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి వెంకటేశ్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** ఒకడాక్టర్‌గా ఉన్న బూరనర్సయ్యగౌడ్‌ను భువనగిరి పార్లమెంట్ టికెట్‌ఇచ్చి ఎంపిని చేస్తే ఉప ఎన్నికల సమయంలో పార్టీమారి ద్రోహం చేశారని బిసి సంఘాల జేఏసీ చైర్మన్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగం టి వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూరనర్స య్యగౌడ్ బిసిలను ప్రత్యేకించి గౌడ్‌లను అడ్డంపెట్టు కుని పదవులు పొందారన్నారు. ముఖ్యంగా బిసిరి జర్వేషన్ల వ్యతిరేక పార్టీ అయిన బిజెపిలో చేరి రాజకీయ జన్మనిచ్చిన టిఆర్ఎస్‌ను మోసం చేయ డం సమంజసం కాదని మునుగోడు నియోజక వర్గంలోని బిసిలు, గౌడ్‌లు బూర మాటను విశ్వసిం చరని పేర్కొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్‌గౌడ్

## శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో 23 నుంచి 27 వరకు దీపావళి మహోత్సవాలు

**చార్మినార్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు ఐదు రోజుల పాటు దీపావళీ మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు మందిరం ట్రస్టీ శశికళ వెల్లడించార. శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో గత నలభై సంవత్సరాలు నుంచి ప్రతీ సంవత్సరం దీపావళీ సందర్భంగా మందిరాన్ని పలు రకాల పూలతో అలంకరించి భక్తి శ్రద్దలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీపావళీ మహోత్సవాలను జరుపుతున్నారు. ఈ ఏడాది అక్టోబరు 23న దంతేరస్ పూజ, 24న శుబ్ దీపావళీ పూజ,అదే రోజు రాత్రి 7 గంటలు నుంచి తెల్లవారు జామున 3 గంటలు వరకు అమ్మ వారి ఖజానా పంపిణీ కార్యక్రమాలు ఉంటాయని ఆమె తెలిపారు. 25వ తేదీన సూర్య గ్రహణం సందర్భంగా తెల్లవారు జామున 3 నుంచి రాత్రి 9 గంటలు వరకు మందిరాన్ని మూసివేసి ఉంచనున్నామని ఆమె తెలియజేశారు. 25వ తేదీ రాత్రి 9 గంటలకు మందిరాన్ని తెరవనున్నామని. 26వ తేదీన గోవర్ధన్ పూజ, 27న భాయి దోజ్ తదితర కార్యక్రమాలు జరుగుతాయని శశికళ తెలిపారు. ఈ దీపావళీ మహోత్సవాలలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి,రాష్ట్ర గవర్నర్ డాక్టర్.తమిళి సై సౌందర్ రాజన్,నగర మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, ప్రముఖులు పాల్గొంటున్నారని శశికళ వెల్లడించారు.



## ప్రభుత్వ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయి

**అడ్డగుట్ట, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకా లుదేశంలోనే ఆదర్శంగా నిలిచాయని అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. శనివారం తుకారాంగేట్‌లో నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ గుర్తింపు కార్డులను లింగాని చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు నక్క మధు, శ్రీనివాస్ గౌడ్, సత్తయ్య గౌడ్, మనోహర్, పొన్నాల రాజు, మహ్మద్, నరి ్సంగ్, అయోధ్య, అమర్,ప్రవీణ్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.


పింఛన్ కార్డులను అందజేస్తున్న లింగాని ప్రసన్న

## గంగపుత్ర సంఘానికి ప్రభుత్వం మూడెకరాల స్థలం అప్పగించాలి
### - సంఘం అధ్యక్షుడు దేశబోయిన రఘు


కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న దేశబోయిన రఘు

**సికింద్రాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘంను మరింత బలోపేతం చేయడం కోసం సంఘం నేతలు మరింతగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది దేశబోయిన రఘు అన్నారు. తాను రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత శనివారం పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీని నియమించారు. వారిచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు, ప్రాంతాలకు సమతూకం పాటిస్తూ కమిటీని నియమించినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో తనకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు ఇచ్చినందుకు సంఘం నేతలను కృతజ్ఞతలు తెలిపారు. మరికొన్ని రోజులలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కమిటీలను నియమించనున్నట్లు తెలిపారు. జిల్లాల వారీగా కూడా సంఘాన్ని మరింత పటిష్టం చేయడంతో పాటు అభివృద్ధికి శక్తివంచన లేకుండా ప్రయత్నించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన మూడు ఎకరాల స్థలంతో పాటు రూ. 3కోట్లు వెంటనే అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యాక్రమంలో కైరంకొండ యాదగిరి, హనుమంతరావు, పాతకాల సత్యనారాయణ, కొలిపాక రాంచందర్, పాకరవి, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## సనాతన ధర్మం ఆచరించాలి-డాక్టర్ చిక్కాదేవదాస్

**చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త :** దేశ సంస్కృతి, సంప్రదాయాలను, ధర్మాలను ప్రచారంలో చేయడంలో భాగంగా విదేశీ, స్వదేశీ పర్యటనలు చేస్తున్నట్లు ఆధ్యాత్మికవేత్త, ఓంకార్ సత్సంగం వ్యవస్థాపక అధ్యక్షుడు, రాజయోగి డాక్టర్ చిక్కా దేవదాస్ అన్నారు. నేపాల్ సత్సంగ్ సభ్యుల ఆహ్వానం మేరకు 12 రోజులు ఆధ్యాతత్మిక పర్యటనను ముగించుకుని నగరానికి వచ్చిన సందర్భంగా శనివారం బాగ్‌లింగంపల్లిలో చిక్కా దేవదాస్ విలేకరులతో మాట్లాడారు. ముక్తినాథ్‌లో ప్రణవానంద మహారాజ్, శివచైతన్యమహారాజ్, నేపాల్ పశుపతినాథ్‌లో అనేకమంది సాధువుల దివ్య ఆశీస్సులు తీసుకోవడం జరిగిందన్నారు. లుంబిని, ముక్తినాథ్, పశుపతినా థ్, మనోకాయన, నేపాల్ పుణ్య నదులలో స్నానాలు ఆచరించి సనాతన ధర్మం ఆచరించాలన్నారు. యోగ, సత్సంగం, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు.

## తెలుగు చలనచిత్రానికి జాతీయ అవార్డు రావడం హార్షణీయం
### - మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**కంటోన్మెంట్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** తెలుగు చలన చిత్రాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం ఎంతో సంతోషించదగిన విషయమని తెలంగాణ రాష్ట్ర సినిమా టోగ్రఫీ, పశు సంవర్ధక, పాడిపరిశ్రమల శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని తన నివాసంలో జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రంగా ఎంపికైన భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డ్‌ను అందుకున్న కలర్‌ఫోటో మూవి చిత్ర దర్శకులు సందీప్ రాజ్ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తనకు లభించిన అవార్డును, ప్రశంసాపత్రాన్ని మంత్రికి చూపించారు. ఈ సందర్భంగా మంత్రి సందీప్‌రాజ్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. గతనెల 30వ తేదీన ఢిల్లీలో జరిగిన 68వ జాతీయ ఫిలిం అవార్డ్ వేడుకల్లో కలర్ ఫోటో తెలుగు మూవి జాతీయ ఉత్తమ చిత్రంగా ఎంపికైందని డైరెక్టర్ సందీప్ రాజ్ మంత్రికి వివరించారు. ఈ కార్యాక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర యువజన నాయకుడు నవీన్ యాదవ్, రాహుల్ యాదవ్, ప్రదీప్, వంశీరెడ్డి, గంగాధర్‌లు పాల్గొన్నారు.


సందీప్‌రాజ్‌ను అభినందిస్తున్న మంత్రి తలసాని

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులకు రివార్డులు

**నార్సింగి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** చైన్ స్నాచింగ్ కేసును ఛేదించడంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నార్సింగి పోలీసులకు శనివారం సైబరాబాద్ పోలీసు కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర రివార్డులు అందించి, అభినందించారు. మనకు అప్పగించిన బాధ్యతను అంకిత భావంతో చేస్తే సానుకూలమైన ఫలితం తప్పకుండా లభిస్తుందని సీ.పీ స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు. నిబద్దత, నిజాయితీలతో పని చేసే వారికి అవార్డులు, రివార్డులు ఇచ్చినట్లే నిర్లక్ష్యం, అలసత్వం వహించే వారి పట్ల కఠినంగా కూడా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఏ బాధ్యత అప్పగించినా అంకిత భావంతో చేసే అలవాటును పెంచుకోవాలని సూచించారు. పోలీసులున్నది మనకోసమే అన్న భావన ప్రజలలో మరింత పెంచుకోవాలన్నారు. ఇటీవల నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలోని తిరుమలహిల్స్ వద్ద ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును తెంచుకెళ్లిన నిందితుడిని వెంటనే అదుపులోకి తీసుకొని, గొలుసును రికవరీ చేసిన పోలీసులకు మంచి గుర్తింపు లభించింది. నార్సింగి ఇన్‌స్పెక్టర్ శివకుమార్, డిఐ బాల్‌రాజ్, డిఎస్ఐ అశోక్ వర్మ, హెడ్ కానిస్టేబుల్ బద్రినాథ్ తదితరులకు సీపీ స్టీఫెన్ రవీంద్ర రివార్డులు అందజేశారు.


రివార్డులు ఇస్తున్న కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

## పేదలకు సంక్షేమ పథకాలను మంజూరు చేయాలి

**సరూర్‌నగర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** నగర శివార్లని రంగారెడ్డి జిల్లా పరిధిలో నివసిస్తున్న పేదలకు ప్రభుత్వం తరపున సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బొద్రమోని సుజాత మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరు చేసిన అరు్హలైన వారికి దళిత బంధు అమలు చేయాలనీ అదే విధంగా బిసి, ఎంబిసి, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా పేదలకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పురుషోత్తం, ఎఐడిఎఫ్ఐ జిల్లా కన్వీనర్ రావుల ఝాన్సీ మహిళలు పాల్గొన్నారు.


విద్యార్థినికి ఐడికార్డును అందిస్తున్న అనుపమ

## ఐడికార్డులు, బెల్టుల వితరణ

**హాయత్‌నగర్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద, మధ్య తరగతి విద్యార్థుల సౌకర్యార్థం సదుపాయాలు కల్పించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ గంట అనుపమ లక్ష్మారెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు హరిజనవాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 500 మంది విద్యార్థులకు ఆమె గుర్తింపు కార్డులు, బెల్టులను అందించారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ దాతలు అందించే సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు లతాశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పొల్యూషన్ వాటర్ పనుల పరిశీలన

**సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** పొల్యూషన్ వాటర్ పనులను అమీర్‌పేట మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి శనివారం స్థానికులతో కలిసి పరిశీలించారు. ఎస్సార్‌నగర్ వెంకటేశ్వర టెంపుల్ లైన్‌లో బస్తీ వాసులు ఎన్నో రోజుల నుంచి పనిచేయని బోర్ గురించి, పొల్యూషన్ వాటర్ గురించి మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే స్పందించిన శేషుకుమారి సంబందిత అధికారులతో మాట్లాడి పొల్యూషన్ వాటర్ సప్లైని బాగు చేయించే పనిని చేపట్టారు. అలాగే అతి తొందరలో బోరు ట్యాంకు కూడా పెట్టిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూతురు నరసింహా, యాదగిరిగౌడ్, ప్రభుగౌడ్, కె.రవి, బస్తీలోని స్థానికులు పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న శేషుకుమారి


పార్టీలోకి చేరుతున్న గుజరాతీలు

## బిఆర్ఎస్‌లో చేరికలు

**అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్, తెలంగాణ రాష్ట్ర అభివృద్దిని చూసి గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన పలువురు బిఆర్ఎస్‌పార్టీలో చేరినట్లు హైదరాబాద్ మార్కెటింగ్ కమిటి డైరెక్టర్ పి.మాణిక్‌రావు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్, ఎంపిరంజిత్‌రెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటి డైరెక్టర్ మానిక్‌రావు నేతృత్వంలో గుజరాతీలు తెలంగాణ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ముగ్దులై బిఆర్ఎస్‌లో చేరి పార్టీ కండువాను వేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తరహాలో బంగారు భారత్‌గా కెసిఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ అద్బుతాలు సృష్టిస్తుం దన్నారు.

### ఎంజిబిఎస్ నుంచి ఫలక్‌నుమా మెట్రో కారిడార్-2 పనులు ప్రారంభించాలి

**బేగంబజార్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** ఎంజిబిఎస్ నుండి ఫలక్‌నుమా వరకు మెట్రో కారిడార్-2అలైన్‌మెంట్ పనులు వెంటనే ప్రారంభించాలని సుల్తాన్‌బజార్ ట్రేడర్స్ అసోసియేషన్ చైర్మన్ గోవింద్‌రాఠి, అధ్యక్షులు వి.కిషన్‌యాదవ్‌లు హైదరాబాద్ మెట్రో రైల్ ఎండి.ఎన్.విఎస్‌రెడ్డిని కోరారు. వారు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీవిఎస్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విషయ మై పలుమార్లు మెట్రోరైల్ అధికారులకు దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. పాతబస్తీవాసులు, షాపుల నిర్వాహకులు మెట్రోరైల్ కారిడార్2 అలైన్‌మెంట్ పనులు ఎప్పుడు చేపడుతారోనని నిరీక్షిస్తున్నట్టు ఎన్వీఎస్‌రెడ్డికి వివరించారు. పాతబస్తీలో మజ్లీస్ పార్టీ ఇష్టారాజ్యం కొనసాగు తుందన్నారు. గతంలో మజ్లీస్‌పార్టీ వత్తిడికి తలొగ్గి టిఆర్ఎస్ ప్రభుత్వం కారిడార్ పనులను పెండింగ్‌లో పెట్టిందన్నారు. ఇప్పటికైనా మెట్రోరైల్ అధికారులు స్పందించి వెంటనే కారిడార్ 2 అలైన్‌మెంట్ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.


వినతిపత్రం ఇస్తున్న వి.కిషన్‌యాదవ్, గోవింద్‌రాఠిలు

## అబ్దుల్ కలామ్ ఆశయాలు ప్రపంచానికే ఆదర్శం


నివాళులర్పిస్తున్న జంపనప్రతాప్ తదితరులు


నివాళులర్పిస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

**కంటోన్మెంట్ :** అణువైజ్ఞానిక రంగాన్ని, క్షిపణుల పరిజ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం సేవలు మరువలేనివని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రేమ్ ముదిరాజ్, అజిత్ కళ్యాణ్, రామారావ్, శ్రీకాంత్, బట్టు శంకర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

**మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో :** భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేసిన సేవలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలని మల్కాజిగిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ప్రభాకర్, ముప్పిడి మధుకర్, ప్రవీణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

**చిక్కడపల్లి :** 'బహుభాషా కవిసమ్మేళనం', 'డాక్టర్ అబ్దుల్ కలామ్ స్మారక అవార్డుల' ప్రదానోత్సవ నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి, కవి రఘుశ్రీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో జరిగింది. ముఖ్యఅతిథిగా అఖిలభారత భారత భాషాసాహిత్య సమ్మేళన్ తెలుగురాష్ట్రాలు అధ్యక్షుడు, 'సరస్వతీ సమ్మాన్' ఆచార్య కడారి సత్యమూర్తి హాజరై ఈ పురస్కారాలను ప్రముఖ హిందీ రచయిత, కవి, సినీనటులు, దర్శకులు సుభాష్‌సింగ్, ప్రముఖ రచయిత, ఆధ్యాత్మికవేత్త, గజల్ కవి, గాయకుడు కొరుప్రోలు మాధవరావులకు అందించారు. 'నేటినిజం' పత్రిక ఎడిటర్ బైస దేవదాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి, ప్రముఖ రచయిత,కవి డాక్టర్ అంబల్ల జనార్దన్, మానస ఆర్ట్ థియేటర్స్ పూర్వ అధ్యక్షుడు గంధె సోమశంకర్, నిర్వాహక సంస్థ అధ్యక్షుడు బి.రామచందర్‌రావు, ఉపాధ్యక్షురాలు డాక్టర్ లలితవాణి తదితరులు పాల్గొన్నారు. 'బహుభాషా కవిసమ్మేళనం' జరిగింది.


పురస్కారాలను ప్రదానం చేసిన దృశ్యం

## ప్రజా వాగ్గేయకారుడు సుద్దాల హనుమంతు
### - ప్రజానటులు ఆర్.నారాయణమూర్తి
### - అందేశ్రీకి సుద్దాల హనుమంతు-జానకమ్మ జాతీయ పురస్కార ప్రదానం


ప్రదానం చేస్తున్న ప్రజానటులు ఆర్.నారాయణమూర్తి, ఉస్మానియా వర్సిటీ వీసీ డాక్టర్ డి.రవీందర్, సుద్దాల అశోక్‌తేజ తదితరులు

**చిక్కడపల్లి, అక్టోబరు 15, ప్రభాతవార్త :** కులోన్మాద, మతోన్మాద, రాజ్యోన్మాద శక్తులను దిక్కరించడానికి, ప్రజలను మేల్కొలపడానికి, ప్రజా వాగ్గేయకారుడు సుద్దాల హనుమంతు చేసిన కృషి నేటికి ప్రజలు మరిచిపోలేదని ప్రజానటులు, నిర్మాత, దర్శకులు ఆర్.నారాయణమూర్తి అన్నారు. ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సుద్దాల హనుమంతు-జానకమ్మ కళాపీఠం, సుద్దాల ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో లోకకవి అందేశ్రీకి సుద్దాల హనుమంతు-జానకమ్మ జాతీయ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా పురస్కారాన్ని ప్రదానం చేసిన అనంతరం ఆర్.నారాయణమూర్తి మాట్లాడారు. తొలితరం ప్రజాకవి, తెలంగాణ సాయుధపోరాట యోధుడు సుద్దాల హనుమంతు అని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన గొప్ప కవి అని అన్నారు. 'జయహే జయ తెలంగాణ గీతాన్ని స్వరాష్ట్రోద్యమ గాయత్రి మంత్రంగా ప్రవచించి,నాలుగు కోట్ల నాలుకలపై ప్రతిష్టాపన చేసిన లోకకవి, మహర్షి అందెశ్రీ అని అన్నారు. ఆనాటి ప్రజా వాగ్గేయకారుల పాటల ధ్వనికి, ఢిల్లీ కోటలు వణికి, తెలుగు రాష్ట్రాన్ని అనివార్యంగా అంగీకరించిన సందర్భాన్ని చరిత్ర చెక్కిలిపై దృశ్యంగా చెక్కిన పాటల శిల్పి అందెశ్రీ అని అన్నారు. కాంక్రీట్ జంగిల్‌లో మాయమైపోతున్న కారుణ్యామానవున్ని వెదుకుతున్న సహస్రాబ్ది తెలంగాణ దయానంద సరస్వతి అందెశ్రీకి అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వాస్తు సలహాదారు సుద్దాల సుధాకర్ తేజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, కొత్త తెలంగాణ చరిత్రకారులు రామోజుహరగోపాల్, ప్రముఖ కవి డాక్టర్ బెల్లి యాదయ్య పాల్గొనగా స్మారకోపన్యాసాన్ని సంఘసేవకులు ఎం.విప్లవ్‌కుమార్ చేశారు. రచ్చభారి స్మారక గీతం ఆలపించగా కార్యక్రమంలో సుద్దాల సమ్రాట్, ఆర్.శశికాంత్ తదితరులు పాల్గొన్నారు. సుద్దాల ప్రముఖ ప్రముఖులు బత్తిని అయిలయ్యగౌడ్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'తెలుగు పాటల కోయిల' భూదేవి, రమణ బృందం ఆధ్వర్యంలో దేశభక్తిగీతాలాపన కార్యక్రమం జరిగింది.

## విద్యార్థుల ప్రగతిపై బడంగ్‌పేట్ డిప్యూటీ మేయర్ ఆరా

**సరూర్‌నగర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివిస్తున్న తల్లిదండ్రులు వారి చదువుపై ప్రతి నెలా పాఠశాలలకు వచ్చి వివరాలు తెలుసుకోవాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ ఇబ్రాం శేఖర్ కోరారు. శనివారం ఆయన కార్పొరేషన్‌లోని బాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థుల చదువుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రశ్నలు వేసి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్య విషయంలో తాను నెలలో పది సార్లు పాఠశాలలను సందర్శించి తెలుసుకుంటున్నట్లు తెలిపారు. అయితే విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలకు అప్పుడప్పుడు వచ్చి విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయని ఆయన అన్నారు.


బంజారాహిల్స్‌లో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న సినినటి చాందిని బాగవాని